
నిష్పాక్షికమైన వార్తల నిజరూపం
# నేటిధాత్రి
తెలుగు వార్తా పత్రిక
21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

ఆదివారం 30-03-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 04 రూ॥ 6.00



# వరంగల్ రాజకీయాలకు కొండంత అండ





ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

# కొండా







చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524196, 9908658888

- తెలంగాణ గడ్డ మీద మహిళా కెరటం కొండా సురేఖ!
- మహిళా చైతన్య నినాదం కొండా–ప్రశ్నించే సమాజానికి గొంతుక కొండా
- అన్యాయాన్ని ఎదిరించి నిలబడిన మేరు పర్వతం కొండా
- తెలంగాణ రాజకీయాలను కొన్నేళ్ల పాటు తన చుట్టూ తిప్పుకున్న రాజకీయం కొండా
- బీసీ బిడ్డ మీద ఓసీల కక్ష!
- ఒకప్పుడు వరంగల్ అంటే కొండా!
- కొండా అంటేనే తెలంగాణ ఫైర్ బ్రాండ్
- ఆదిపత్య రాజకీయాలు కొండాకు కొత్త కాదు
- కొండాకు తెలియని రాజకీయ వ్యూహ ప్రతివ్యూహాలు కాదు
- నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడిన కుటుంబం కొండా
- అనుచరుల కోసం ఎంత దూరమైనా వెళ్లే సాహసం కొండా
- పేద ప్రజల కోసం జీవితాంతం త్యాగం కొండా
- పదవులు కొండా ముందు పూచిక పుల్లలు
- కష్టాలకు ఏనాడు వెరవలేదు, నిర్భందాలకు ఎప్పుడూ వెరవలేదు
- ఎదురించి నిలబడిన పోరాటం కొండా
- నమ్మిన పార్టీలను నిలబెట్టిన కొండంత ధైర్యం కొండా
- దిగజారుడు రాజకీయాలపై సింహ స్వప్నం కొండా
- వ్యక్తులకైనా, వ్యవస్థకైనా అండగా నిలవడమంటేనే కొండా



హైదరాబాద్,నేటిధాత్రి:

ఉమ్మడి వరంగల్ రాజకీయాలకు కొండా కుటుంబం కొండంత అండ. ఆ కుటుంబం ఏ పార్టీతో వున్నా ఆ పార్టీకి కట్టుబడి పనిచేయడం వారి నైతికత. తిరుగుబాటు రాజకీయాలకు పెట్టింది పేరు. పేదల కోసం వారి త్యాగం ఇంటిపేరు. మూడున్నర దశాబ్ధాలుగా ఆ కుటుంబం పేద ప్రజల కోసం కట్టుబడి సేవలందిస్తున్నారు. నమ్ముకున్నవారి కోసం జీవితాలను త్యాగం చేస్తూ వస్తున్నారు. నిత్యం ఒడిదొడుకుల రాజకీయాలలో అలుపెరగని పోరాటం సాగిస్తున్నారు. ప్రజల కోసం నిలబడుతున్నారు. వారు తయారు చేసిన ఎంతో మంది రాజకీయ జీవితాల్లో స్ధిరపడిన వారున్నారు. ఉన్నతమైన స్ధానాలలో పదవులు పొందిన వారున్నారు. తమ అనుచరులకోసం ఎంత దూరమైనా వెళ్లే అంకితభావం వున్న కుటుంబం కొండాది. వారి రాజకీయం ముందు ఇప్పుడున్న ఏ నాయకుడైనా దిగదుడుపే అని చెప్పాలి. ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాలను ఇంత కాలం శాసించిన కుటుంబం మరొకటి లేదు. అయినా వారి మీద ఎప్పుడూ ఏదో రకమైన కక్షపూరిత రాజకీయాలు చేయాలని చూసిన వారు కనుమరుగైపోయారే గాని వాళ్ల రాజకీయం ఎప్పుడూ ఓడిపోలేదు. పరిస్ధితులు అనుకూలించక కొన్ని సార్లు ఓడిపోయినా వ్యక్తిగత రాజకీయాల్లో వారికి ఎప్పుడూ ఓటమి లేదు. ప్రజల్లో వారికి ఎప్పుడూ వ్యతిరేకత రాలేదు. పదవుల కోసం కొండా కుటుంబం ఎప్పుడూ రాజకీయాలు చేయలేదు. పదవులే వారిని వరించుకుంటూ వచ్చాయి. పదవులు కోసం ఎవరి ముందు అర్రులు చాచలేదు. వారి ప్రజా సేవకు పార్టీలే పిలిచి పెద్ద పీఠ వేశాయే గాని, పైరవీలతో పదువులు పొందిన చరిత్ర కొండా కుటుంబానికి లేదు. నమ్మిన సిద్దాంతం కోసం పదవులను తుణ ప్రాయంగా వదిలేసిన చరిత్ర కొండా దంపతులది. పదవులు పట్టుకొని వేళాడిన చిరత్ర ఆ కుటుంబం వ్యతిరేకులది. అయితే ఆ కుటంబం రాజకీయాల్లో ఓడిపోలేదు.

కాని సొంత పార్టీలలోనే కొంత మంది వారిని రాజకీయంగా ఇబ్బందుల పాలు చేయాలని ప్రతిసారి చూసన్తానే వున్నారు. వారిని ఏదో రకంగా ఇబ్బందులకు గురి చేయాలని చూస్తూనే వున్నారు. ఈ తంతు ఇప్పుడు సాగుతున్నది కాదు. కొండా కుటుంబానికి ఎత్తు పల్లాలు కొత్తవి కాదు. రాజకీయాల్లోకి వచ్చిన నిమిషం నుంచి, ప్రతి క్షణం కాలంతో పోరాటం చేసన్తానే వున్నారు. తమ వ్యతిరేకులపై పై చేయి సాధిసన్తానే వున్నారు. ఎప్పటికైనా కొండా కుటుంబం మీద ఆధిపత్యం చేయాలని చూసిన వారు రాజకీయంగా తెరమరుగైన వాళ్లే కాని, ఇప్పటి వరకు కొండా కుటుంబాన్ని రాజకీయంగా దూరం చేసిన వాళ్లు లేదు. అది వారికి ప్రజలతో వున్న అనుబంధం. ప్రజలకు కొండా కుటుంబం మీద వున్న బలమైన నమ్మకం. ఈ రెండింటి మధ్య ఎవరొచ్చినా రాజకీయంగా కాలగర్భంలో కలిసిన వారే కాని, కొండా కుటుంబాన్ని రాజకీయంగా దూరం చేసిన వారు ఎవరూ లేరు. కొండా కుటుంబాన్ని ఎన్ని రకాలుగా రాజకీయాలకు దూరం చేయాలని చూసినా, ప్రతిసారి అంతే వేగంగా రాజకీయాలను శాసిస్తూ వస్తున్నారు. రాజకీయాలను ఏలుతూ వస్తున్నారు. మంత్రి కొండా సురేఖ అంటేనే ఒక బ్రాండ్. కేవలం వరంగల్ జిల్లా రాజకీయాలే కాదు, తెలంగాణ వ్యాప్తంగా ఆ కుటుంబానికి ఒక పేరుంది. కొండా సురేఖ తెలియని ప్రాంతం లేదు. కొండా కుటుంబానికి అభిమానులు లేని జిల్లా లేదు. అంతే కాదు ఏపిలో కూడా కొండా కుటుంబం అప్పటికీ ఎంతో అభిమానించే వాళ్లు కొన్ని లక్షల్లో వున్నారు. రాష్ట్రం విడిపోయినా సరే ఆమె ఏపికి వెళ్తే వేలాది మంది పోగౌతుంటారు. వారి అభిమానాన్ని తెలియజేస్తుంటారు. అయితే ఇక్కడ కొండా కుటుంబం అంటేనే త్యాగానికి పేరు. ఉమ్మడి రాష్ట్రంలో రాజకీయ జీవితాన్ని నిలబెట్టిన రాజశేఖరెడ్డి కుటుంబం అంటే ఆమెకు ఎనలేని ప్రేమ వుండేది. నమ్మిన సిద్దాంతం కోసం, అండగా నిలిచిన రాజశేఖరరెడ్డి కుటంబం కోసం ఆమె చేసిన త్యాగం అంతా ఇంతా కాదు.



తన రాజకీయ జీవతం గురించి ఏనాడు ఆమె ఆలోచించలేదు. 2009 ఎన్నికల్లో గెలిచిన తర్వాత కొండా సురేఖ మంత్రి అయ్యారు. రాజశేఖరరెడ్డి మంత్రి వర్గంలో కీలకభూమిక పోషించారు. అయితే రాజశేఖరరెడ్డి మరణించడం కొండా సురేఖతో తనపదవికి రాజీనామా చేశారు. జగన్‌ను ముఖ్యమంత్రి చేయడం కోసం ఆమె తన పదవినే వదులుకున్నారు. కాని రాజశేఖరెడ్డి చలువతో రాజకీయాలు చేసిన ఎంతో మంది ఆ కుటుంబానికి దూరమయ్యారు. జగన్‌ను ముఖ్యమంత్రి అయ్యే అవకాశం లేదని తెలియడంతో దూరమయ్యారు. కాని కొండా సురేఖ మాత్రం మళ్లీ పదవి తీసుకోలేదు. తర్వాత జగన్ కోసం రాజకీయ జీవితాన్ని త్యాగం చేసిన ఘనత కొండా సురేఖకుమాత్రమే దక్కుతుంది. కాని ఆయన ఆ కృతజ్ఞత మర్చిపోయారు. కొండా మురళికి అన్యాయంచేశారు. ఒక దశలో తెలంగాణ అంతా కొండా కుటుంబంపై పగబట్టినంత పనిచేసినా, నమ్మితే ప్రాణమిచ్చే అంకితభావం తమ సొంతమని నిరూపించారు. తెలంగాణ వాదుల చేత అనేక అవమానాలు ఎదుర్కొన్నారు. అయినా ఏనాడు వాళ్లు చలించలేదు. చంచల స్వభావం చూపించలేదు. అది వారి గొప్పదనం. అలాంటి నాయకులు దేశం మొత్తం వెతికినా ఒక్కరు కూడా కనిపించరు. ఎందుకంటే ఇప్పుడున్న రాజకీయాలన్నీ అవకాశ వాద రాజకీయాలే..కాని తమ రాజకీయ జీవితంలో ఏనాడు కొండా దంపతులు స్వార్ధపూరిత రాజకీయాలు చేయలేదు. తెలంగాణ వచ్చిన తర్వాత బిఆర్‌ఎస్‌లో చేరారు. ఆ పార్టీ కూడా వారిని మోసం చేసింది. రెండోసారి కొండా సురేఖకుటికెట్ ఇవ్వలేదు. అయినా కొండా సురేఖ వెరవలేదు. మళ్లీ పడిలేచిన కెరటంలా కాంగ్రెస్ నుంచి గెలిచారు. ప్రస్తుతం మంత్రిగా కొనసాగుతున్నారు. అయితే ఆమె మంత్రి కావడం ఇష్టం లేని కొంత మంది వరంగల్ జిల్లాకు చెందిన నాయకులు ఏదో వివాదం సృష్టించాలని చూస్తూనే వున్నారు. అడుగడుగునా కొండా సురేఖను విమర్శల పాలు చేయాలని చూస్తున్నారు. ఆమె మంత్రి అయిన నుంచే ఆమె పదవి రావడం గిట్టని వారు కాంగ్రెస్‌లోనే వున్నారు. పరకాల వివాదంతో కొండా దంపతులపై రాజకీయాధిపత్యం చేయాలని చూశారు. అయినా తెలంగాణలోనే కాదు, ఏపిలో కూడా ఎంతో మంది అభిమానులు, అనుచరులున్న కొండా దంపతుల విలువ తెలియని వాళ్లు గిట్టని వేషాలు వేస్తున్నారు. మంత్రి కొండా సరేఖ ప్లెక్సీలు ఏర్పాటుచేస్తే వాటిని చించేసి రాజకీయం చేయాలని చూశారు. కాని అయినా వారి చిల్లర చేష్టలు చెల్లలేదు. ఇక ఇటీవల మంత్రి వర్గ విస్తరణ జరుగుతుందని తెలిసి, కొంత మంది కొండా సురేఖ మంత్రి వర్గం నుంచి తొలగిస్తారంటూ రకరకాల వార్తలు రాయిస్తున్నారు. గతంలోనే మంత్రి పదవిని పూచిక పుల్లతో వదులుకున్న కొండా సురేఖ ఇప్పుడు భయపడుతుందని అనుకుంటే పొరపాటు. అయినా తెలంగాణలో బిసిలలో ముప్పై ఏళ్లుగా చైతన్యం నింపుతున్న కుటుంబం కొండాది. అలాంటి కుటుంబాన్ని రాజకీయంగా టార్గెట్ చేయడం అంటే కొరివితో తలగోక్కున్నట్లే. కొండా మురళీదర్‌రావు తెలంగాణ బిసిలలో అతి పెద్ద సామాజికవర్గమైన మున్నూరు కాపు. తెలంగాణలో మరో బలమైన సామాజిక వర్గం పద్మశాలి అడబిడ్డ కొండా సురేఖ. ఇలా రెండు సామాజిక వర్గాలు కలిసిన కుటుంబం కొండాది. ఓసిలు కొంత మంది తమ రాజకీయ ఆధిపత్యం కోసం ఇప్పుడు కొండా సురేఖపై ఎలాంటి రాజకీయాలు చేయాలని చూసినా అది వారి రాజకీయ సమాదికే దారి తీస్తుంది. కొండా సురేఖ మీద లేని పోని రాతలు రాయిస్తూ తమ వెలికి రాజకీయాన్ని చూపించాలని చూసినా సాధ్యమయ్యేది కాదు. మంత్రులు కావాలని ఎవరైనా కోరుకోవచ్చు. కాని వారి వ్యక్తిగత రాజకీయాలతో పదవులు పొందాలి.లేదా ప్రజల్లో వారికున్న పరపతితో పదవులు పొందాలి. అంతే కాని పదవుల్లో వున్నవారిని పదవులపై పుల్లలు పెట్టి మంత్రులు కావాలంటే జరిగేది కాదు. కొండా సురేఖ మంత్రి పదవి పోయేది కాదు. రెండు బలమైన సామాజిక వర్గాలకు ప్రతినిధులుగా వున్న కొండా సురేఖ మంత్రి పదవికి ఏమాత్రం ఇబ్బంది వచ్చినా, తెలంగాణ ఈ రెండు సామాజిక వర్గాలలో అలజడి మొదలైంది. కాంగ్రెస్ పార్టీకి మొదటికే మోసం వస్తుంది. అంతటి సాహసం కాంగ్రెస్ చేయదు. అయినా కొండా దంపతుల రాజకీయ శక్తి ఏమిటో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలుసు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తెలుసు. నిన్న మొన్న రాజకీయాలు చేయడం తెలిసిన వారు కొండా దంపతుల రాజకీయాన్ని తట్టుకోవడం ఎవరి వల్ల కాదు. అది తెలియక ఆధిపత్యం చేయాలనుకుంటున్నారు. అడ్రస్ లేకుండా పోవడానికి వాళ్లకు వాళ్లే దారులు వేసుకుంటున్నారు.



21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నిష్పక్షపాత వార్తల నిలయం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



ఆదివారం 30-03-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 04 రూ॥ 6.00





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524196, 9908658888





ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి Exclusive

## ఎన్నికలలో గెలుపు కోసం అహర్నిశలు పని చేసేది కార్యకర్తలు



# కష్టం మావంతు... పదవులు మీ వంతు!



- పార్టీని బలోపేతం చేసేది కార్యకర్తలు
- జెండాలు మోసేది కార్యకర్తలు
- పార్టీ ప్రచారంలో పాలు పంచుకునేది కార్యకర్తలు

- ఎన్నికలలో గెలుపు కోసం సర్వం త్యాగం చేసేది కార్యకర్తలు
- పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మూటలు తెచ్చే వారే ఆప్తులు
- పార్టీలు మారిన వారికి పదవులు
- కష్టపడిన వాళ్లకు ఇంకోసారి చూద్దామని భుజ్జగింపులు
- కార్యకర్తల మనోవేధన పట్టించుకోరు
- ప్రతిపక్షంలో వున్నప్పుడు కార్యకర్తలు కావాలి
- అధికారంలోకి వచ్చాక కార్యకర్తలను దూరం పెట్టాలి
- అన్ని పార్టీలు అనుసరిస్తున్నదిదే
- కార్యకర్తల సంక్షేమం పట్టించుకోవంతే.కష్టం మా వంతు...పదవులు మీ వంతు!
- ఎన్నికలలో గెలుపు కోసం అహర్నిశలు పని చేసేది కార్యకర్తలు


- పార్టీని బలోపేతం చేసేది కార్యకర్తలు
- జెండాలు మోసేది కార్యకర్తలు
- పార్టీ ప్రచారంలో పాలు పంచుకునేది కార్యకర్తలు
- ఎన్నికలలో గెలుపు కోసం సర్వం త్యాగం చేసేది కార్యకర్తలు
- పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మూటలు తెచ్చే వారే ఆప్తులు
- పార్టీలు మారిన వారికి పదవులు
- కష్టపడిన వాళ్లకు ఇంకోసారి చూద్దామని భుజ్జగింపులు
- కార్యకర్తల మనోవేధన పట్టించుకోరు
- ప్రతిపక్షంలో వున్నప్పుడు కార్యకర్తలు కావాలి
- అధికారంలోకి వచ్చాక కార్యకర్తలను దూరం పెట్టాలి
- అన్ని పార్టీలు అనుసరిస్తున్నదిదే
- కార్యకర్తల సంక్షేమం పట్టించుకోవంతే


మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**హైదరాబాద్,నేటిధాత్రి:**

రాను రాను రాజకీయాలంటే యువతలో నిరాసక్తత ఎదురౌతోంది. ముఖ్యంగా ఉన్నత విద్యావంతులు రాజకీయాల వైపు ఆకర్షితులు కావడం లేదు. రాజకీయాలపై అందిరకీ ఆసక్తి వుండదు. ఒక ఊరులో వెయ్యి మంది వుంటే రాజకీయాలు చేసే వారు పట్టుమని పది మంది కూడా వుండరు. కాని రాజకీయ పార్టీల అభిమానులు చాలామంది వుంటారు. గతంలో రాజకీయాలంటే ఒక యజ్ఞంగా వుండేది. రాజకీయాలు చేస్తే పదవులు వస్తాయన్న ఆశ వుండేది. కాని ఇప్పటి రోజుల్లో పదవులు ఎవరికి వస్తాయో? ఎప్పుడు వస్తాయో? ఎలా వస్తాయో? ఎవరికి రావాల్సిన పదవులు ఎవరు పొందుతారో? ఎందుకు పొందుతారో? ఎలా పొందుతున్నారో కూడా తెలియనంత సీక్రెట్‌గా పదువులు పొందుతున్నవారున్నారు. దాంతో జెండా మోసిన కార్యకర్తల్లో అసంతృప్తి నెలకొంటోంది . రాజకీయాలంటేనే నిరాసక్తత ప్రదర్శిస్తోంది. అంతే కాకుండా అదికారంలో వచ్చిన తర్వాత రాజ్యాంగబద్ద పదవులు పూర్తిగా భర్తీ చేయక వాటిని చూపించి, ఐదేళు నాయకులను రాజకీయ పార్టీలు వంచిస్తున్నాయి. ఆ పదవి నీకే నీకే అంటూ పుణ్యకాలం పూర్తి చేస్తున్నాయి. ప్రశ్నిస్తే వచ్చేది మన ప్రభుత్వమే అప్పుడు మొదటి విడతలో పదవి నీకే అంటారు. ఇలా ఇప్పుడు కాదు, గత కొన్ని దశాబ్ధాలుగా సాగుతూనే వుంది. కాకపోతే ఇప్పుడు మరో రాజకీయం సాగుతోంది. గతంలో పార్టీ మారే నాయకులు పెద్దగా వుండేవారు కాదు. సిద్దాంతాలు వదలి, మరో పార్టీలో చేరేవారు తక్కువగా వుండేవారు. పదవులు రాకపోయినా సరే, అదే పార్టీలో వుంటూ వచ్చేవారు. కాని ఇప్పుడు నాయకులు, కార్యకర్తల పరిస్ధితి మారిపోయింది. ఎవరు ప్రాదాన్యతనిస్తే వారి పార్టీలోకి వెళ్తున్నారు. ఏ పార్టీ అధికారంలో వుంటే ఆ పార్టీలోకి వెళు న్నారు. మళ్లీ అధికారం మారగానే మళ్లీ నిస్సిగ్గుగా సొంత గూటికి అని చెప్పి చేరిపోతున్నారు. మళ్లీ పదవులు పొందుతున్నారు. ఇలా ఏ ఎండకాగొడుడు పట్టే నాయకులు అంతో ఇ ంతో బాగుపడుతున్నారు. పదవులు పొందుతున్నారు. నాయకులుగా వెలుగుతున్నారు. అంతే కాని ఆది నుంచి జెండా మోసిన కార్యకర్త అడుగడుగునా మోసపోతున్నాడు. రాజకీయాల్లో ఆగమౌతున్నాడు. జీవితం నాశనం చేసుకుంటున్నాడు. బైట గొప్పలు చెప్పుకోవడానికి అలవాటు పడి రాజకీయాలు వదులుకోలేకపోతున్నారు. అప్పులు చేసి నాయకుడుగా చెలామణి కావడం మానుకోవడంలేకుండా వున్నారు. నిత్యం తెల్లబట్టలేసుకోవాలి. ఉదయమే రాచ కార్యం వెలగబెట్టినట్లు ఇంట్లోనుంచి వెల్లాలి. అ ంతే ఇంట్లో వున్న వాళ్లు తింటున్నారా? తినడం లేదా? తన కోసం ఎదురుచూస్తున్నారా? లేదా? అన్న ఆలోచన వుండదు. రాత్రి దాకా నాయకులకు భజన చేసుకుంటూ వుండి రాత్రికి ఇంటికి చేరుకోవడం, మళ్లీ తెల్లారిందంటే వెళ్లిపోవడం ఇ ంతకన్నా కార్యకర్తలు చేసేదేమీ లేకుండాపోయింది. పదవులు పొంది నాలుగు రూపాయలు సంపాదిం చుకున్నది లేదు. గతంలో గ్రామ స్ధాయి నుంచి, మండల,జిల్లా స్ధాయి వరకు నాయకులకు ఏవో పనులు వుండేది. అభివృద్ది పేరిట విడుదలయ్యే నిధులతో చిన్నా చితకపనులు చేసేవారు. కాని ఇప్పుడు ఆపని కూడా లేదు. ఆదాయం రూపాయి రాదు. అయినా పార్టీ జెండా మోస్తూనే వుంటున్నారు. గతంలో లేని, ఇప్పుడు కొత్తగా కార్యకర్తలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో పోలీసులు కేసులు అదనం. ఇప్పటి రాజకీయాల్లో ఇది ఒక నూతన పోకడ. రాజకీయపార్టీల కార్యకర్త ఎప్పుడు కేసులు ఎదుర్కొంటాడో తెలియదు. అదికార పార్టీపై ఏం మాట్లాడినాసరే కేసులు ఎ దుర్కొవాల్సిందే. ఏం మాట్లాకుండా వున్నా, మాట్లాడిన నాయకుడి పక్కన వున్నా చాలు కేసుల్లో ఇరుక్కోవాల్సిందే. ప్రతిపక్షాలకు చెందిన కాస్తో, కూస్తో బలమైన నాయకుడైతే చాలు. కేసులు వి పరీతం. అది గ్రామ నాయకుడైనా సరే, మండల స్ధాయి నాయకుడైనా సరే ఎప్పుడూ ఏదో ఒక కేసు ఎదుర్కొవాల్సిందే. ఇక జిల్లాలకు,మండలాలకు మంత్రులు పర్యటనలకు వస్తే చాలు ప్రత్యర్ది పార్టీల నాయకులను ముందస్తు అరెస్టులు చేయాల్సిందే. బైండోవర్లు చేసి రోజుల తరబడి స్టేషన్‌లో వుంచాల్సిందే. మంత్రుల పర్యటనలు పూర్తయిన తర్వాత గాని వదిలే అవకాశం లేకుండాపోయింది. ఇన్ని నిర్భందాల మద్య రాజకీయం చేసినా, కేసులు ఎదుర్కొన్నా, పోలీసు దెబ్బలు తిన్నా, కేసులకు ఎన్ని డబ్బులు ఖర్చైనా, పార్టీ అదికారంలోకి వచ్చాక పదవి వస్తుందా? రాదా? అన్నది మళ్లీ నాయకుల చేతుల్లోవుండదు. నాకే పదవి అని చెప్పుకునే పరిస్దితి నాయకులు వుండదు. పైగా నాకు పదవి ఎందుకు ఇవ్వవని నిలదీసే హక్కు కూడా వుండదు. ఒక వేళ సంబంధిత ఎమ్మెల్యేనో, మంత్రినో గట్టిగా నిలదీస్తే అదికార పార్టీలో వున్నా సరే కేసులు ఎదుర్కొవాల్సిందే. లేకుంటే అంతకు ముందుకన్నా ఎక్కువ నిర్భందం చూడాల్సిందే.ఎందుకంటే అదికార పార్టీలో వున్నప్పుడు పదవులు అడుక్కోవాలి. ఇచ్చేదా ఎదురుచూడాలి. రాకుంటే ప్రశ్నించకూడదు. ఒకవేళ నమ్మకంలేకపోతే పార్టీ మారిపోవచ్చు. ఓ స్ధాయిన నాయకులకు తప్ప, ద్వితీయ శ్రేణి నాయకులకు తప్పని తిప్పలివి. ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలే కాదు, కేంద్రంలోనూ ఇదే పరిస్దితి వుంది. ముఖ్యంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సుమారు ఏడాదిన్నర కాలమౌతోంది. కాని ఇంకా పూర్తి స్ధాయిలో పంపకాలు జరగడం లేదు. ఆ పదవులేమీ ఐదేళ్లు వుండవు. కేవలం రెండు సంవత్సరాలు మాత్రమే. ఇప్పటికే ఏడాదిన్న కాలం పూర్తయిపోయింది. వాటికి ఎవరినో ఒకరిని భర్తీ చేస్తే, మరో ఆరు నెలల్లో కొత్త వాళ్లకు అవకాశమిస్తే చాల మంది నాయకులను సంతృప్తిపర్చినట్లు వుండేది. కాని ఇప్పటికే మొదటి దఫా పదవులు అందలేదు. దాంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇక మండల, నియోజకవర్గ, జిల్లా స్ధాయి పదవులు కూడా ఇంకా పావు వంతు కూడా భర్తీ కాలేదు. ఇంకా స్ధానిక సంస్ధల ఎన్నికలు రావాల్సి వుంది. వాటి కోసం కూడా చకోర పక్షుల్లా ఎదురుచూస్తున్నారు. ఇలా గతంలో కూడా రాజకీయ పార్టీలు చేశాయి. కొన్నిసార్లు ఎన్నికలకు ఓ ఏడెనమిది నెలల ముందు పదువులు ఇవ్వడం అలవాటు చేసుకుంటున్నారు. పార్టీ మళ్లీ అదికారంలోకి వస్తేనే ఆ పదవి వుంటుంది. లేకుంటే పోతుంది. ఇలా కూడా నాయకులను పార్టీలు మోసం చేస్తున్నాయి. గత ప్రభుత్వం కూడా తెలంగాణలో ఇదే చేసింది. ఇచ్చిన నాయకులకే మళ్లీ మళ్లీ పదవులు పంచింది. పదేళ్లలలో కూడా పదవులు అందని వారు ఎంతో మంది వున్నారు. పద్నాలుగేళ్లపాటు ఉద్యమంలో పాలు పంచుకొని, పోరాటం చేసి, ఎన్నికలప్పుడు పార్టీని గెలిపించుకుంటూ ఆస్ధులు పోగొట్టుకున్న వాళ్లు బిఆర్‌ఎస్‌లో కొన్ని వేల మంది వున్నారు. బిఆర్‌ఎస్ పదేళ్లపాటు అదికారంలో వున్నా, పదవులు రాకుండా పోయిన వారు కొన్ని వేల మంది వున్నారు. తెలంగాణ తెర్లు కావొద్దన్న ముచ్చట చెప్పి, ఇతర పార్టీలనుంచి వచ్చిన, తెచ్చుకున్న నాయకులకు ప్రాధాన్యతలనిస్తూ, అసలు ఉద్యమకారులను పక్కన పెట్టి పదవులు పంచిన సందర్భం వుంది. ఇప్పుడు ఏపిలో కూడా అదే పరిస్ధితి మళ్లీ కనిపిస్తోంది. గతంలో కూడా చంద్రబాబు నాయుడు మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. అప్పుడు కూడా పూర్తి స్ధాయిలో పదవులు పంచిన సందర్భం ఎప్పుడూ లేదు. ఇప్పుడు కూడా జరుగుతుందన్న నమ్మకం నాయకుల్లో లేకుండాపోతోంది. గత ప్రభుత్వ హాయాంలో నిర్భంధాలను ఎదుర్కొని, కేసుల్లో ఇరుక్కొని, పోలీసుల చేతిలో కౌకు దెబ్బలు తిని, ఆస్ధులు పోగొట్టుకున్న వాళ్లు కొన్ని వేలమంది వున్నారు. వాళ్లలో చాలా మందికి పదవులు అందడం లేన్న విమర్శలున్నాయి. కూటమిగా జట్టు కట్టి ఎలాంటి పోరాటాలు చేయని జనసేనకు పదవులు పోతుంటే తెలుగు తమ్ముళ్లు నోరు మూసుకొని వుండాల్సి వస్తుంది. తమకు రావాల్సిన పదవులు జనసేన నాయకులు ఇస్తుంటే వారికి జేజేలు కొట్టాల్సి వస్తుంది. ఏ పార్టీలో వున్న కార్యకర్తలకైనా ఇలాంటి పరిస్ధితులు రావొద్దు. ఇక జనసేనలో మరో విచిత్రం వుంది. పదవులు కోసం ఆశించి ఎవరూ రావొద్దంటూ జనసేనాని చెప్పడం విడ్డూరం. జనసేన కోసం తమ జీవితాలను త్యాగంచేయాలి కాని, పదవులు ఆశించకూడదని అనడం వల్ల ఆ పార్టీ నాయకుడి ఆలోచన ఏమిటో ఇప్పటికే జనసైనికులకు అర్ధమౌతోంది. పార్టీ కోసం పనిచేసిన వారికి కాకుండా, పదవులు ఎవరు పంచుకుంటున్నారో చూస్తూనే వున్నారు. ఇలా కార్యకర్తల జీవితాల్లో విషాలు నింపుతున్నారు. అందుకే కార్యకర్తలో నిస్తేజం ఆవహించుకుంటోంది. పదవుల పంపకాల కాడ మీరు..జెండాలు మోసే కాడ మేమా? అని ప్రశ్నిస్తున్నారు.




# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

ఆదివారం 30-03-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 04 రూ॥ 6.00







# కేరళలో "నొక్కు కూలీ" ప్రహసనం

## •శ్రామిక కామ్రేడ్ల ధాటికి సామాన్యుల విలవిల

## •'చూసినందుకు' కూలీ చెల్లించకపోతే దాడులు తప్పవు

## •ఇష్టారాజ్యంగా సామాన్యులను దోచుకుంటున్న శ్రామిక కామ్రేడ్లు

## •కార్ల్ మార్క్స్ ఊహించని 'శ్రామిక స్వర్గం' కేరళ!

## •రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందకపోవడానికి ఈ 'శ్రామిక దందా' కూడా కారణం

## •ఇక్కడినుంచి వలసలుంటాయి కానీ, ఇక్కడికి వలసలుండవు

## •ఇల్లుమారాలన్నా, పనులు మొదలుపెట్టాలన్నా బెదిరిపోతున్న సామాన్య జనం

## •కేరళ సాధించిన విప్లవ విజయానికి అంతా జేజేలు పలకాల్సిందే

**హైదరాబాద్,నేటిధాత్రి:**

ప్రాచీన కాలంలో వివిధ దేశాల్లో స్థానిక సంస్కృతులు ప్రాధాన్యం వహిస్తే మధ్యయుగాల్లో మత ఛాందస వాదం పెరిగి క్రూసేడ్లు (మతయుద్ధాలకు) ప్రపంచ నాగరికతలను కుదిపేసాయి. ఇంగ్లండ్‌లో పారిశ్రామిక విప్లవం తర్వాత పెట్టుబడిదారీ విధానం పెరగడం, అందులో శ్రామికుల ను పెట్టుబడిదారుల దోపిడీనుంచి కాపాడే లక్ష్యంతో ఉద్భవించిన కమ్యూనిజం (శ్రామికవాదం),ఇదే సమయంలో పెట్టుబడిదార్లు తమ ఉత్పత్తులను అమ్ముకోవడానికి ప్రపంచంలో మార్కెట్ల అ న్వేషణ కారణంగా పుట్టికొచ్చిన వలసవాదం, ఇందుకోసం దేశాల ఆక్రమణ, ఆధిపత్య యుద్ధాలతో సామ్రాజ్యవాదం పెచ్చరిల్లి 19, 20 శతాబ్దాల్లో ప్రపంచం అట్టుడికిపోయింది. నిజం చెప్పా లంటే ప్రపంచ సమాజం నిరంతర గతిశీలతతో ఎప్పటికప్పుడు పరిణామాలకు లోనవుతూ రావడం చరిత్రగతిలో గమనిస్తాం. ప్రస్తుతం మనం సృజనాత్మక పెట్టుబడిదారీ విధానంలో వున్నాం. ఈ సృజనాత్మకతకు బీజాలు 17 నుంచి 19వ శతాబ్దాల మధ్యకాలంలోనే పడ్డాయనేది సుస్పష్టం. ఈ మధ్యకాలంలో జరిగినన్ని శాస్త్రీయ నూతన ఆవిష్కరణలు గతంలో ఎప్పుడూ జరగ లే దు. అయితే ఈ పరిణామక్రమంలో అనుకూల పరిస్థితులు లేకనో లేక తాము లేవనెత్తిన సమస్యలు పరిష్కారమవడంవల్లనో కొన్ని వాదాలు కనుమరుగైపోయాయి.

నేడు మనం చూస్తున్న పెట్టుబడిదారీ విధానం, 19వ శతాబ్దంనాటి రూపంలో లేదు. తన రూపాన్ని పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోవడం వల్లనే పెట్టుబడిదారీ విధానం కొత్తరూపంలో ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ప్రతి దేశం అనుసరించడానికి అనుకూలంగా మారింది. మరి పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా పుట్టుకొచ్చిన కమ్యూనిజం, కాలానుగుణమైన మార్పులను అంగీకరించకపోవడం, 19వ శతాబ్దపు నాటి శ్రామిక స్థితిగతులు నేడు లేకపోవడంతో అర్థం లేకుం డా పోయింది. పెట్టుబడిదారీ వ్యవస్థ సృజనకు ప్రోత్సాహం కల్పిస్తుంటే, కమ్యూనిజం రొడ్డకొట్టుడు సైద్ధాంతిక బూజునే పట్టుకొని వేలాడుతోంది. ఏతావాతా చెప్పాలంటే నేడు కొనసాగుతున్న పెట్టుబడిదారీ విధానానికి, 19వ శతాబ్దపు కమ్యూనిజం సిద్ధాంతాలు పనిచేయవు. మార్పును అంగీకరించలేని వాడు కనుమరుగైపోతాడన్నది ఒక నానుడి. ప్రస్తుతం మనదేశంలో సైద్ధాంతిక నిబద్ధత కలిగిన కమ్యూనిస్టులు కనుమరుగైపోవడానికి ప్రధాన కారణం తమ పద్ధతులు మార్చు కోకపోవడమే. కాలానికి అనుగుణంగా మారకపోవడమే! అన్నింటికంటే విచిత్రమేమంటే ఈ క మ్యూనిజం మిగిల్చిన ఒక భయంకరమైన అవశేషం 'బాధ్యత లేని హక్కుల పోరాటం'. కేవలం ఈ కారణంగానే 34ఏళ్ల కమ్యూనిస్టుల పాలనలో బెంగాల్ వెనకబడిపోయింది. స్వాతంత్ర్యానికి ముందు పశ్చిమ బెంగాల్‌లో కనిపించిన సాంస్కృతిక చైతన్యం దేశంలో మరెక్కడా కానరాదు. దేశంలోని ఇతర ప్రాంతాల్లో మేధావులు ఇవ్వాళ ఆలోచించిన దాన్ని, బెంగాల్ మేధావులు చాలారోజుల ముందే ఆలోచిస్తారన్న నానుడి వుండేది. నాటి బెంగాల్ చరిత్ర తెలిసినవారికి, నేడు ఆ రాష్ట్ర దుస్థితిని చూస్తే జాలి, ఒకరకమైన నైరాశ్యం కలుగుతాయి.

ఏతావాతా చెప్పొచ్చేదేమంటే, మన శరీరంలో కొన్ని అవశేష అవయవాల (అపెండిక్స్) మాదిరి గానే వ్యవస్థలో కూడా కొన్ని వాదాలు మిగిల్చిన అవశేషాలు ప్రజలను పీడిస్తూనే వుంటాయి. కాకపోతే ఇవి పెద్దగా ప్రచారంలోకి రావు. కమ్యూనిజం తీసుకొచ్చిన ట్రేడ్ యూనియన్ వ్యవస్థలో భాగంగా ఇప్పుడు కేరళలో 'నొక్కు కూలీ' (చూస్తే కూలీ చెల్లించడం) విధానం అనేది ఒక అవశేష అవయవంగా కొనసాగుతూ మధ్య, తిగువ మధ్యతరగతి, సామాన్యులను విపరీతమైన దోపిడీకి గురిచేస్తోంది. ఎవరైనా తమకు అవసరమైన పనులకోసం ట్రేడ్ యూనియన్లకుసంబంధం లేని కూలీలను నియమించుకుంటే, ట్రేడ్ యూనియన్లకు లంచాల రూపంలో వారు డిమాండ్ చేసి నంత సమర్పించుకోవడమే ఈ నొక్కు కూలీ లేదా 'గాకింగ్ వేజెస్' లేదా 'చూస్తే కూలీ చెల్లించే' విధానం. విషాదమేంటంటే కేరళలో రాజకీయ పార్టీల మద్దతు వీరికి పుష్కలంగా వుండటం. అంతే కాదు ఈ వ్యవస్థ ఒక క్వాసీ–లీగల్ వ్యవస్థగా కొనసాగుతుండటం విచిత్రం! మిగిలిన రాష్ట్రాల్లో ఇది కనిపించదు. దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతున్నామన్ని చెప్పుకునే కమ్యూనిస్టుల అనుబంధ ట్రేడ్ యూనియన్లు ఈవిధంగా మధ్య, దిగువ మధ్యతరగతి ప్రజలను 'పీడించడాన్ని' ఏలవిధంగా నిర్వచిం చాలి? కోచి పారిశ్రామిక ప్రాంతంలో 'హెడ్ లోడ్ వర్కర్స్ వెల్ఫేర్ ఫండ్ బోర్డ్' ఒక వేతన జాబితాను రూపొందించింది. దీని ప్రకారం ఈ ప్రాంతంలో పనులకు యంత్రాలను ఉపయోగిస్తే, సదరు యంత్రం వినియోగం వల్ల ఎంతమంది శ్రామికులు ఉపాధి కోల్పోతున్నారో లెక్కగట్టి ఆమొత్తం వసూలు చేస్తారు. అంటే ఇక్కడ యంత్రాలలో పనిచేయించుకున్నందుకూ, ఈ నొక్కు కూలీకి కలిపి రెట్టింపు చెల్లించాలి! దీనికి చట్టబద్ధత కల్పించడం...ఇక్కడ అనుసరిస్తున్న న్యాయం!!

రాష్ట్రంలోని ప్రతి పారిశ్రామిక, నివాస ప్రాంతాలను జోన్లుగా విడగొట్టి అక్కడ శ్రామిక యూనియన్లు 'లుకౌట్ల'ను ఏర్పాటు చేస్తాయి. వీరికి ప్రత్యేక డ్రెస్ కోడ్ వుంటుంది. వీరు అన్నికూడళ్లలో తిష్టవేసుకొని, సామాన్లను మోసుకెళ్లే వాహనాలను గమనిస్తుంటారు. ఎప్పుడైతే అటువంటి వాహ నాన్ని గుర్తిస్తారో తక్షణమే అందుబాటులో వున్న యూనియన్ నాయకులకు ఈ సమాచారాన్ని చేరవేస్తారు. వెంటనే యూనియన్ సభ్యులు సదరు సరుకు ఎక్కడ దిగుమతి అవుతున్నదో అక్కడ ప్రత్యక్షమై 'పని–హక్కు' పేరుతో ఆ యజమానిని ఇష్టారాజ్యంగా డబ్బులు డిమాండ్ చేస్తారు. జరిగే పనికి వారు డిమాండ్ చేసే మొత్తానికి చాలా సందర్భాల్లో అసలు పొంతనే వుండదు. చివరకు సరుకు లేదా ఇల్లు మారడానికి సామాన్లు తెచ్చుకున్న యజమానులు వీరిని బతిమాలి, బామాలి ఎంతోకొంత బేరం కుదర్చుకొని వారు అంగీకరించిన మొత్తాన్ని 'నొక్కు కూలీ' కింద సమర్పించుకొని, తాము అంతకుముందు మాట్లాడుకున్న పనివారితో సామాన్లు లేదా సరుకులు దిగుమతి చేసుకుంటారు. ఇల్లు కట్టుకోవాలన్నా, ఇల్లు మారాలన్నా, బదిలీపై వచ్చినవారికి వీరితో ఇక్కట్లు తప్పవు. అంతెందుకు సామాన్యుడు ఏపని చేపట్టాలన్నా ముందుగా వీరితో పెద్ద తలనొప్పిని ఎదుర్కొనడానికి సిద్ధపడాలి. ఎందుకంటే తాను చేయించుకునే పనికి, రెట్టింపు చెల్లించడానికి సిద్ధపడితేనే ముందుకెళ్లాలి. అంటే తాను మాట్లాడుకున్న కూలీలకు, ఈ 'నొక్కు కూలీల'కు చూసినందుకు సమర్పించుకుంటేగాని పనికాదు! ఈ యూనియన్లు ఎంతటి శక్తివంతమైనవంటే, 2021 సెప్టెంబర్‌లో ఇస్రోకు చెందిన అతి పెద్ద యంత్రపరికరాన్ని కూడా దిగుమతి కానివ్వకుండా నిలిపేశారు. సంబంధిత అధికార్లు ఈ సమస్య నుంచి బయటపడటానికి నానా తిప్పలుపడాల్సి వచ్చింది. ప్రస్తుతం కేరళలో కొత్త వ్యాపారాలులేదా కొత్త పరిశ్రమలు పెట్టడానికి ఎవ్వరూ ముందుకు రారు. ఎందుకంటే ఈ శ్రామిక యూనియన్ల భయమే. ఇందువల్లనే కేరళనుంచి వలసలు వుంటాయి కానీ, ఆ రాష్ట్రానికి వలసలు వెళ్లే వారెవరూ వుండరు.

ఒకదశలో హైకోర్టు కూడా ఈవిధానం చట్టవిరుద్ధమని దీన్ని నిరోధించేందుకు చర్యలు తీసుకో వాలని కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కోరినా ప్రయోజనం లేదు. ప్రభుత్వం కూడా చర్యలు తీసుకుంటామని చెబుతుంది కానీ, శ్రామిక యూనియన్లు తమకు అనుబంధ సంస్థలు కనుక చూసీచూడనట్టు వ్యవహరిస్తాయి. ఇక రాజకీయ నాయకులకు ఓట్లు ముఖ్యం కనుక వీరివైపు కన్నెత్తి కూడా చూడరు. ఎవరైనా ఈ సమస్యలను శ్రామిక యూనియన్ల దృష్టికి తీసుకెళితే, "వేం ఇటువంటి కార్యకలాపాలను ప్రోత్సహించం. ఒకవేళ అటువంటి సమస్య వస్తే తక్షణం లేబర్ కమిషనర్ కు ఫిర్యాదు చేయండి" అని చెబుతారు. ఇంటి ముందు సరుకులు పెట్టుకొని, ఆ యజమాని లేబర్ కమిషనర్ చుట్టూ తిరగాలా? ఎంతటి దారుణ పరిస్థితి!!

పాల్ జఛారియా అనే ఒక మళయాళం రచయిత ఈ నొక్కు కూలీ గురించి ఈవిధంగా రాశారు.

"ఒకవేళ మీరు ఇల్లు మారాలనుకున్నారనుకుందాం. అప్పుడు ఈ శ్రామిక కామ్రేడ్‌లు సామాన్లు ఎగుమతి/దిగుమతి కూలీని చెల్లించాలంటూ ఆక్కడ ప్రత్యక్షమవుతారు. ఒకవేళ మీరు ఆ మొత్తాన్ని చెల్లించలేకనో లేక ఇష్టంలేకనో మీ స్నేహితులు, బంధువులతో కలిసి ఆ సామాన్లను దించు కున్నారనుకోండి. అప్పుడు దూరంగా ఈ వ్యవహారమంతా చూసిన శ్రామిక కామ్రేడ్‌లు ఆ శ్రమను తాము చూసినందుకు కూలీ చెల్లించాలని డిమాండ్ చేస్తారు. ఇదెక్కడి న్యాయమని మీరు ప్రశ్నించారనుకోండి, మీపై దాడి తప్పదు. కేరళలో విప్లవం ఏస్థాయిలో వున్నదంటే 'ఒక శ్రామికు డు పనిచేయకపోయినా అతనికి చెల్లింపులు జరపాల్సిందే'. బహుశా ఇటువంటి శ్రామిక స్వర్గా న్ని కార్ల్ మార్క్స్ కూడా ఊహించి వుండడు!!"

2018, మే 1న కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ మాట్లాడుతూ "ట్రేడ్ యూనియన్లు కూడా ఈ నొక్కుకూలీని రద్దుచేసేందుకు పూర్తి మద్దతునిస్తున్నాయి" అని చెప్పారు. కానీ ప్రస్తుతం త్రిరువనంతపురంలో ఇది యదేచ్ఛగా కొనసాగుతోంది. కేరళ ప్రభుత్వం ఎగుమతి/దిగుమతి చార్జీలను నిర్ణయించి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ట్రావన్‌కూర్ ద్వారా నొక్కు కూలీలకు చెల్లింపులు జరపా లంటూ ఒక చట్టం తెచ్చింది. ఆవిధంగా వేధింపులు తగ్గుతాయన్నది ప్రభుత్వ ఉద్దేశం. కానీ ఆ మొత్తాలను నొక్కు కూలీకింద శ్రామిక కామ్రేడ్‌లకు చెల్లించి, ప్రైవేటు వర్కర్లచేత సామాన్లు దిం పించుకోవడం ప్రస్తుతం జరుగుతోంది. ఎందుకంటే 'పని హక్కు' కింద పనిచేసే కామ్రేడ్ సోద రుల నిర్లక్ష్యానికి ఎన్ని విలువైన వస్తువులు ధ్వంసమవుతాయోనన్న భయం సామాన్యులను అను క్షణం వెన్నాడుతుంది. అందుకనే ఎక్కువ మొత్తం చెల్లించి ప్రైవేటు వర్కర్లచేత తమ పనులు కానిచ్చేసుకుంటున్నారు. ఇదీ ఘనత వహించిన కేరళ సాధించిన విప్లవ విజయం!!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక


21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం




ఆదివారం 30-03-2025 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 04 రూ॥ 6.00










# శ్రీవారి దర్శనం కోసం తిరుమల చేరుకున్న





# నేటిధాత్రి ఎడిటర్ కట్టా రాఘవేందర్ రావ్





**"నేటిధాత్రి" తిరుమల:**

నేటిధాత్రి దిన పత్రిక ఎడిటర్ కట్టా రాఘవేంద్రరావు తిరుమలలో శ్రీవారిని దర్శించుకునేందుకు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చారు. ప్రతి సంవత్సరం ఉగాది పండుగ రోజున తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం ఆనవాయితీ వస్తోంది. కట్టా రాఘవేంద్రరావు ప్రతి సంవత్సరం ఉగాది రోజున వెంకటేశ్వర స్వామిని సకుటుంబ సమేతంగా స్వామి ఆశీస్సులు అందుకుంటారు. అందులో భాగంగా శనివారం తిరుమల చేరుకున్నారు. శనివారం కుటుంబ సభ్యులతో కలిసి వరాహ స్వామిని దర్శించుకున్నారు. ఉగాది పర్వదినం రోజున స్వామివారి సేవలో కట్టరాఘవేంద్రరావు కుటుంబ సభ్యుల తో పాల్గొంటారు.







## విశ్వావసు ఉగాదికి స్వాగతం !

**డెస్క్,నేటిధాత్రి:**


యుగం ఆరంభం కనుక ఉగాది అన్న అనర్థంలో కొత్త సంవత్సరానికి ఉగాది అని పిలుచుకోవడం పరిపాటి అయ్యింది. మన తిథి, వార, నక్షత్రాలు, గణాలు అన్నీ కూడా ఉగాదితోనే మొదలవుతాయి. అందుకే తెలుగువారికి ఉగాది చాలా ప్రత్యేకమైన పండగ అని చెప్పవచ్చు. చైత్రశుక్ల పాడ్యమినాడు విశాలవిశ్వాన్ని బ్రహ్మదేవుడు సృష్టించాడు కనుక సృష్టి ఆరంభించిన సంకేతంగా ఉగాది జరుపుకుంటామని అంటారు. ఈ విశ్వావసునామ సవంత్సరం.మొత్తంగా 60 వసంతాలు ఉంటాయి. ప్రభవతో మొదలై 60 ఏళ్ల తర్వాత మళ్లీ ప్రభవ వస్తుంది. ప్రస్తుతం మనం విశ్వావసులోకి ప్రవేశిస్తున్నాం. ఉగాది అంటే యుగారంభం అని పురాణ ప్రవచనం. మనకు కొత్త వత్సరం ఉగాదితోనే ప్రారంభం అవుతుంది. బ్రహ్మదేవుడు ఇదే రోజున విశ్వాన్ని సృష్టించాడని పురాణోక్తి. భారతీయ సంప్రదాయం ప్రకారం చైత్ర శుక్ల పాడ్యమి నాడు.. అంటే ఉగాది రోజున సృష్టి జరిగిందని పురాణ ఐతిహ్యం. వేదాలను హరించిన సోమకుని వధించి మత్స్యావ తారి యైన విష్ణువు వేదాలను బ్రహ్మకు అప్పగించిన శుభతరుణ పురస్కారంగా విష్ణువు ప్రీత్యర్థం 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందన్న పురాణ ప్రచారం కూడా ఉంది. ఏది ఏమైనా జడప్రాయమైన జగత్తులో చైతన్యాన్ని రగిలించి మానవాళిలో నూతనాశయాలను అంకురింప చేసే శుభదినం ఉగాదిని చూడాలి. శిశిర ఋతువు ఆకురాలు కాలం. శిశిరం తరువాత వసంతం వస్తుంది. చెట్లు చిగుర్చి ప్రకృతి శోభాయమానంగా వుంటుంది. కోయిలలు కుహూకుహూ అని పాడుతాయి.ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం మొదల వుతుంది కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ. ఉగాది అని చెప్పాలి. ఉగాది రోజున కొత్తగా పనులు ప్రారంభించుట పరిపాటి. అయితే ద్వాదశ రాసులు ఎలా ఉన్నా ఉగాది నుంచి అంతా మంచే జరుగాలని కోరుకుంటూ ముందుకు సాగడం ఆనవాయితీగా వస్తోంది. చైత్ర శుక్ల పాడ్యమి రోజున బ్రహ్మదేవుడు తన సృష్టి ముగించాడనీ, అదే యుగారంభమనీ చెబుతారు. అయితే, ఆ రోజునే సృష్టి ప్రారంభమయిందనీ అందుకే ఆ రోజు యుగాదిగా పరిగణన పొందిందనీ అంటారు. ఉగస్య ఆది అనేదే ఉగాది. ఉగ అనగా నక్షత్ర గమనం.జన్మ ఆయుష్షు అని అర్థాలు. వీటికి 'ఆది' అనగా మొదలు ఉగాది. అనగా ప్రపంచం జన్మ ఆయుష్షులకు మొదటిరోజు కనుక ఉగాది అయింది. ఇంకొకవిధంగా చెప్పాలంటే, 'యుగం' అనగా రెండు లేక జంట అని కూడా అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయనములనబడే ఆయన ద్వయ సంయుతం యుగం సంవత్సరం కాగా, ఆ యుగానికి ఆది యుగాది అయింది. అదే సంవత్సరాది. ఉగాది వసంతాలకు గల అవినాభావ సంబంధం, సూర్యునికి సకల ఋతువులకు ప్రాతః సాయంకాలాది త్రికాలములకు ఉషాదేవత యే మాతృస్వరూపం. ఆ రోజున ప్రాతః కాలమున లేచి ఇళ్లు, వాకిళ్లు, శుభ్ర పరచుకుంటారు. ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి అలంక రిస్తారు. తలంటి స్నానం చేసి, కొత్త బట్టలు ధరించి, ఉగాది పచ్చడితో దినచర్య ప్రారంభిస్తారు. ఉగాది పచ్చడి ఈ పండుగకు ప్రత్యేకమైంది. షడ్రుచుల సమ్మేళనం. తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే ఆరు రుచులు కలసిన ఉగాది పచ్చడి తెలుగువారికి ప్రత్యేకం. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుంది.. విశ్వావసు నామ సంవత్సరం ఆదివారం నాడు వస్తోంది. కాబట్టి రాజు సూర్యుడుగా పరిగణించాలి. సూర్యుడు మేషరాశిలోకి సంక్రమించే వారాన్ని బట్టి మంత్రిని, సింహరాశిలోకి ప్రవేశించే వారం ఆధారంగా సేనాధిపతిని, కర్కాటక సంక్రమణం చేసే వారాన్ని బట్టి సస్యాధిపతిని, ధనూరాశిలోకి వచ్చే వారం ఆధారంగా ధాన్యాధిపతిని, మిథున సంక్రమణ జరిగే వారాధిపతిని అర్ఘాధిపతిగా, తులలో ప్రవేశించే రోజును బట్టి రసాధిపతిని, మకరరాశిలో ప్రవేశించే వారం ఆధారంగా నీరసాధిపతిని.. ఇలా నవ నాయకులను నిర్ణయిస్తారు. సూర్యుడు.. ఆరుద్ర నక్షత్రంలోకి ప్రవేశించే వారం అధిపతి ఆధారంగా మేఘాధిపతిని నిర్ణయిస్తారు. నవనాయకులను బట్టి.. సంవత్సర ఫలితాలను పంచాగకర్తలు అంచనా వేస్తారు. సంవత్సరాది ఏ వారం వస్తుందో.. ఆ వారానికి అధిపతిని రాజుగా నిర్ణయిస్తారు. రాజు, మంత్రి, సేనాధిపతి పరిపాలనను నిర్ణయిస్తారు. సస్యాధిపతిని బట్టి వర్షపాతం, ధాన్యాధిపతిని బట్టి ధాన్యవృద్ధి, అర్ఘాధిపతిని ఆధారంగా నవ్వులు, మినుములు మొదలైన వాటి దిగుబడి, మేఘాధిపతి ఆధారంగా వర్షాలు, పంటలు ధరలు, రసాధిపతిని బట్టి పులుపు, చేదు మొదలైన పదార్థాల ధరల హెచ్చుతగ్గులు నిర్ణయిస్తారు. ఉగాది అంటేనే రానున్నకాలానికి విషయాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. కాలచక్ర పరిభ్రమణం ఆధారంగా నవనాయకుల నిర్ణయం జరుగుతుంది. ఆ విశేషాలను జ్యోతిషశాస్త్రం తెలియ జేస్తుంది. ప్రతి సంవత్సరానికీ రాజు, మంత్రి, సేనాధిపతి, సస్యాధిపతి, ధాన్యాధిపతి, అర్ఘ్యాధిపతి, మేఘాధిపతి, రసాధిపతి, నీరసాధిపతి అని తొమ్మిదిమంది నాయకులు ఉంటారు. వీరినే నవనాయకులు అంటారు. ఇక ఇళ్లలో కూడా పంచాంగానికి పూజలు చేయడం కూడా ఆనవాయితీగానే వస్తోంది. చంద్రుడి నక్షత్ర యోగాన్ని అనుసరించి చాంద్రమానం, సూర్య సంక్రమణాల ప్రకారం సౌరమానం, గురూదయాన్ని ఆధారంగా చేసుకొని బార్హస్పత్య మానం లెక్కిస్తారు. ఎవరి పరంపరాగతమైన, ప్రాంతాను సౌర మానాలు వారికి ప్రమాణాలు. ఇందులో వైరుధ్యాలేమీ లేవు. గణనలో విభిన్నత్వం ఉన్నా ఫలాల్లో, పంచాంగాల పద్ధతుల్లో పెద్దగా భేదమేదీ ఉండదు. ఈ పండగ రోజంతా కొత్త వాతావరణం స్ఫురిస్తూ ఉంటుంది. నూతనశోభ సర్వత్రా వెల్లి విరుస్తుంది. ప్రకృతిలోని చెట్టు, పుట్ట అంతా ఆనంద మయంగా, ఆహ్లాదకరంగా కనిపిస్తుంది. అలాంటి శుభవేళ మానవాళి అంతా ప్రకృతి పులకింతకు అనుగుణంగా మధురానుభూతులను పరస్పరం పంచుకోవాలన్న ఓ మహత్తర సమసమాజ స్థాపన లక్ష్యం ఉగాది పండగ వెనుక దాగి ఉంది. శాలివాహన చక్రవర్తి చైత్రశుక్లపాడ్యమి నాడే పట్టాభి షిక్తుడై తన శౌర్యపరాక్రమాలతో శాలివాహన యుగకర్తగా భాసిల్లిన కారణాన ఆ యోధాగ్రని స్మృత్యర్థం ఉగాది ఆచరింపబడుతుందని చారిత్రక వృత్తాంతం.

నేటిధాత్రి

జిల్లాల అనుబంధం

30-03-2025 ఆదివారం

# విద్యుత్ షాక్ తగిలి వృద్ధుడు మృతి



**రామాయంపేట, నేటిధాత్రి**

రామయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయం వద్ద దేవాలయాన్ని శుభ్రం చేస్తుండగా పక్కన స్తంభానికి ఉన్న సపోర్ట్ వైర్ తగిలి గ్రామానికి చెందిన కిచ్చయ్య గారి మాధవరెడ్డి (73) మృతి చెందడం మాధవరెడ్డి తో పాటు అతని భార్య భారతమ్మ ప్రతిరోజు దేవాలయాన్ని శుభ్రం చేస్తుంటారు.సుమారు 15 సంవత్సరాలుగా ఇద్దరు దంపతులు హనుమాన్ దేవాలయానికి సేవ చేస్తూ జీవనం గడుపుతుంటారని గ్రామస్తులు తెలిపారు. మృతి పట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు




**జహీరాబాద్. నేటిధాత్రి:**

జహీరాబాద్ నియోజకవర్గం లోని ఝరాసంగం మండలం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఇఫ్తార్ విందు పట్టణం లోని షాది ఖానా లోనీ నిర్వహించారు ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు హనుమంతరావు పటేల్ సంగారెడ్డి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు ఎండి ముల్తాని మండల ఎమ్మార్వో తిరుమల రావు డిప్యూటీ ఎమ్ఆర్ఓ ఆసిన్ హనుమంతరావు పాటిల్ మాట్లాడుతూ ముందుగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఇఫ్తార్ విందు లో వారితో కలిసి పాల్గోని పండ్లు, ఫలహారాలు తినిపించారు. రంజాన్ అంటేనే నియమ నిష్ఠలతో కూడుకున్న పండుగా అని, నిబద్ధత తో ఎలా జీవనం సాగించాలో చాటి చేప్పే పవిత్ర మాసం రంజాన్ అని అన్నారు. కులమతాలకు అతీతంగా పండుగలు అందరూ కలిసిమెలిసి ఆనందంగా జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. తాజా మాజీ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ శంకర్ పాటిల్ ముస్లిం మత పెద్దలు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేందర్ ముస్లిం నాయకులు ఆన్సర్ . లియాకత్ ఆఫీస్ షకీల్ షకీర్ శంకర్ పాటిల్ తాజా మాజీ ఎంపిటిసి శంకర్ పాటిల్ అశ్విని పాటిల్ ఇస్మాయిల్ సాబ్ అసఫ్ అలీ వేణుగోపాల్ రెడ్డి. ముస్లిం సోదరులు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.









# గ్రామాల్లో పేదోడి కడుపు కొడుతున్న

# బెల్ట్ షాపులు...?

> ▶▶ మూడు పువ్వులు ఆరు కాయలుగా మద్యం వ్యాపారుల దందా...
>
> ▶▶ గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాల జోరు...
>
> ▶▶ ఎక్సైజ్ అధికారుల జాడ ఎక్కడ...?

**కొల్చారం, (మెదక్) నేటిధాత్రి:**

గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుంది. రోడ్ల పైనే గ్లాసులు గలగలలాడుతున్నాయి. వందల సంఖ్యలో వెలసిన బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. మండల పరిధిలో.. వీధికి ఒక బెల్టు షాపు. పేరుకె కిరాణా దుకాణం.. నడిపేది మద్యం బెల్ట్ దందా. షాపు నిర్వాహకులకు మూడు పువ్వులు.. ఆరు కాయలుగా.. జోరుగా సాగుతోంది. కొల్చారం మండలం వివిధ గ్రామాల్లో వ్యాప్తంగా బెల్ట్ షాపులు హద్దు అదుపు లేకుండా వెలుస్తున్నాయి.. మద్యం క్రయ విక్రయాలు జోరుగా కొనసాగిస్తున్నారు. దీంతో ఉదయం నుంచి మొదలుకొని రాత్రి వరకు మద్యం అమ్మకాలు జోరుగా సాగుతుండడంతో బెల్టుషాపులలో మద్యం ఏరులై పారుతోంది. బెల్ట్ షాపుల్లో మద్యాన్ని అరికట్టేలా చర్యలు తీసుక హెూవాల్సిన ఎక్సైజ్ అధికారులు, ఈ పని మాది కాదన్నట్టు నేల నాడు వారి మామూళ్లు రాకపోవడంతో అప్పుడు ఏదో దాడి చేస్తున్నట్టు నటించి వారి మామూళ్ళు వారికి రాగానే ఆ పక్క కన్నెత్తి చూడరని ప్రజలు వాపోతున్నారు. ఎక్సైజ్ శాఖ పరివేక్షణ తనిఖీలు లేకపోవడంతో బెల్టు షాపు నిర్వాహకులకు హద్దు అదుపు లేకుండా అధిక ధరలకు అమ్ముతూ మమ్మల్ని ఆపేది ఎవరు, అంటూ ఎక్సైజ్ శాఖ వారికి సవాల్ విసురుతున్నారు. కూలీ చేసి జీవనం సాగిస్తున్న పేదోడి కష్టాన్ని మద్యం నిర్వహకులు దోసుకుంటున్నారు. మండలం పరిధిలోని కొన్ని గ్రామాలలో ఐదు నుండి పది బెల్టు షాపులు హద్దు అదుపు లేకుండ షాపులనిర్వహణ కొనసాగుతుందంటే, ఎక్సైజ్ అధికారుల పనితీరు ఎలా ఉందో మీరే అర్థం చేసుకోవచ్చు. గ్రామాల్లో ఎవరైనా చూస్తే కిరాణా దుకాణం లేదా హెూటల్ అందులో నడిపేదంతా మద్యం వ్యాపారమే అందులో కూర్చోవడానికి మళ్లీ సిట్టిం గులు.. వైన్ షాపులకె సిట్టింగులు లేవనే అధికారులు.. బెల్ట్ షాపులు మాత్రం గ్రామాల్లో సిట్టింగులతో కొనసాగుతున్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్టుషాపులు సమయపాలన లేకుండా, తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు మద్యం అమ్మటం వల్ల గొడవలకు కారణం అవుతున్నాయి. గ్రామాల్లోని కూలీ పనులు చేసుకునే నిరుపేదలు బెల్టుషాపులకు అలవాటుపడి కూలీ పనులకు సైతం పోకుండా, నిత్యం గ్రామాల్లో మద్యం మత్తులో రోడ్డు మీద పడి తొర్లుతున్నారు. వైన్ షాపుల నుంచి మద్యం కొనుగోలు చేసి మద్యం బాటిల్పై ఎంఆర్పీ రేటు పైన రూ.30 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. గ్రామాల్లో మద్యం అమ్మకాలు సిండికేట్గా మారడంతో బెల్టుషాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. హెటళు ,, కిరాణా షాపులు బెల్టు షాపులుగా తయారవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల బెల్ట్ షాపుల వారికి ఒక బాటిల్ పైన రూ.10 అదనంగా తీసుకొని విక్రయిస్తున్నారు. మద్యం షాపులను రహదారులు దేవాలయాల పక్కన నిర్వహించరాదని అధికారికంగా వెల్లడించినప్పటికి, గ్రామాల్లో రోడ్ల పక్కనే దర్జాగా మద్యం విక్రయిస్తున్నా, సంబంధిత ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తు లో ఉండి పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. బెల్ట్ షాపులు నిషేధించే శాఖ పని చేయనప్పుడు ఆ శాఖకు జీతాలు ఎందుకని సామాన్య ప్రజలు నిలదీస్తున్నారు. ప్రజలు ప్రభుత్వానికి చెల్లించే పన్ను రూపంలో నగదును ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తూ ఉంటే ఎక్సైజ్ శాఖ ఎందుకు పనిచేయటం లేదని పలు ప్రజాసంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు. గ్రామాల్లో మద్యానికి బాని సైన కొందరు వ్యక్తులు అనారోగ్యం పాలవడంతో పాటు కుటుంబాలు అప్పుల కొరల్లో చిక్కుకోవడం, గొడవలు వంటి సంఘటనలు జరుగు తున్న గాని ఏమాత్రం బాధ్యత లేకుండా సంబంధిత శాఖ వ్యవహరిం చటం ఆశాస్పదంగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహించడం వలన మద్యానికి బానిసైన కుటుంబాలు అప్పుల పాలై రోడ్డున పడుతున్నాయి. గ్రామాల్లో మహిళలు వారి భర్తలకు ఎంత చెప్పినా తాగుడు మానకపోవడంతో వారు చేసేదేమీ లేకపుట్టింటికి వెళ్ళి పోతున్నారు. దాంతో భర్తలుమరి తాగుడుకు బానిసై రోడ్లపైనే తొర్లుతున్ న్నారు. కాయ కష్టం చేసిన కష్టమంతా తాగుడికే దారపోస్తున్నారు. దీంతో వారి పిల్లలు కూడా తల్లిదండ్రులకు దూరమై రోడ్డున పడుతున్నారు. ముఖ్యంగా యువత కూడా మద్యానికి ఆకర్షితులవుతున్నారు. గ్రామాల్లో ఎక్కువగా ప్రజల మధ్య అల్లరులు, గొడవలు జరుగడానికి మద్యం కారణమవుతోంది. బెల్టుషాపుల నిర్వాహకులపై ఎక్సైజ్ అధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయటం ఏమిటని మహిళలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# జహీరాబాద్ లో ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు



♦ చంద్రుడు కనిపించిన తర్వాత ఉదయం 8:30 గంటలకు జహీరాబాద్‌లోని ఈద్గాలో ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు నిర్వహించబడతాయని ఈద్గా కమిటీ ప్రకటించింది.


**జహీరాబాద్. నేటిధాత్రి:**

జహీరాబాద్,ఈద్గా కమిటీ పర్యవేక్షణలో ఈద్గా మైదానంలో విలేకరుల సమావేశం జరిగింది.అన్ని మసీదుల నుండి యువకులు మరియు నగర పండితులను ఆహ్వానించారు.ముఫ్తీ నజీర్ అహ్మద్ హుసామి, ముఫ్తీ ఖలీల్ అహ్మద్ ఖాస్మి మరియు ఖాజియుద్దీన్ ఖతీబ్ ఈద్గా,ప్రస్తుత పరిస్థితిని వెలుగులోకి తెస్తూ, యువత ఐక్యంగా ఉండి మతంపై దృఢంగా నిలబడాలని ఆహ్వానించారు. వేసవికాలం మరియు తీవ్రమైన ఎండల కారణంగా, ఈద్గాలో ఈద్-ఉల్-ఫితర్ సామూహిక ప్రార్థన సమయాన్ని ఉదయం 8:30 గంటలకు వాయిదా వేసినట్లు పండితులు సమావేశంలో ప్రసంగించారు. అందువల్ల, ముస్లింలందరూ ఈద్ యొక్క అన్ని సున్నతులను అనుసరించి, ముందుగానే సిద్ధంగా ఉండి, ఈద్ ప్రార్థనలు తప్పిపోకుండా ఉండటానికి షెడ్యూల్ చేసిన సమయానికి ముందే ఈద్గా చేరుకోవాలని అభ్యర్థించబడింది. ఈద్గా అధ్యక్షుడు ముహమ్మద్ అబ్దుల్ మజీద్, కార్యదర్శి ఉపాధ్యక్షుడు ముహమ్మద్ అయూబ్, కార్యదర్శి హాఫీజ్ ముహమ్మద్ అక్బర్, కోశాధికారి ముహమ్మద్ వసీం అక్రమ్, కమిటీ సభ్యులు మొహమ్మద్ ఫాసిహ్ భాయ్ ముహమ్మద్ మొయినుద్దీన్ ముహమ్మద్ ఎహ్తేషామ్ ముహమ్మద్ అహ్మద్, జహీరాబాద్ యువతను ఉద్దేశించి ఈద్గాలో ప్రసంగించారు. ఈద్ ప్రార్థనకు విరాళాలు సేకరించడంలో సహాయం చేయమని విజ్ఞప్తి చేయబడింది మరియు దేవుడు దయ ఉంటే ఈద్ అల్-ఫితర్ ప్రార్థన ఉదయం 8:30 గంటలకు సరిగ్గా జరుగుతుందని మరియు ఈద్ అల్-ఫితర్ ప్రార్థనకు ఒక గంట ముందు ఉదయం 7:30 గంటలకు ప్రసంగం ప్రారంభమవుతుందని ప్రకటించబడింది.

# రాచన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**జహీరాబాద్. నేటిధాత్రి:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ ర్ మండలం బడంపేటరాచన్న స్వామి ఆలయంలో శనివారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలోభక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు జగదీశ్వర్ స్వామి, బుచ్చయ్య స్వామి, చిన్న వీరయ్య స్వామి, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆకస్మిక తనిఖీ



▶▶ సమయానికి హాజరుకాని సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారికి ఆదేశాలు

**పాలకుర్తి, నేటిధాత్రి**

పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలోని పరిస్థితిని నేరుగా పరిశీలించిన వారు అక్కడి నిర్వహణ, సిబ్బంది హాజరు, ఔషధాల లభ్యత వంటి అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా వారు ఆసుపత్రిలో కొంతమంది వైద్యులు, సిబ్బంది విధుల్లో హాజరు కాని పరిస్థితిని గమనించారు. ప్రజలకు సేవ చేయాల్సిన వారే ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించటం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా వైద్యాధికారికి డిఎం అండ్ హెచ్ ఓ కి ఫోన్ చేసి, డ్యూటీలో గైర్హాజరైన సిబ్బంది పై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల ప్రాణాలతో చెలగాట మాడే విధంగా ప్రభుత్వ వైద్య సిబ్బంది వ్యవహరించటం సరికాదు. సమయానికి విధులకు హాజరు కావడం ప్రతి ఉద్యోగి బాధ్యత. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవు అని ఎమ్మెల్యే ఘాటుగా హెచ్చరించారు. ఆసుపత్రిలో రోగులతో మాట్లాడి, అందిస్తున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, అవసరమైన ఔషధాల సరఫరా, శానిటేషన్ మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. అలాగే, మాతా-శిశు విభాగాన్ని కూడా పరిశీలించి, ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ తనిఖీలో వారితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మండల అధికారులు కూడా పాల్గొన్నారు. ఆసుపత్రిలో సిబ్బంది హాజరు, పనితీరు పట్ల ప్రజల్లో దీర్ఘకాలంగా ఉన్న అసంతృప్తికి ఈ ఆకస్మిక తనిఖీ ఓ సందేశంగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# ఉమ్మడి కరీంనగర్ లో బిజెపి సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ధర్నా

**సిరిసిల్ల : (నేటిధాత్రి)**

బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి నేడు కరీంనగర్ కలెక్టరేట్ వద్ద ఉమ్మడి కరీంనగర్ బిజెపి కిసాన్ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన రైతు సత్యాగ్రహ దీక్షలో పాల్గొనడం జరిగింది. ?2 లక్షల రుణమాఫీ హామీ అమలు చేయాలని, రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని, వ్యవసాయ కూలీలకు ?12,000 అందించాలని, పంటల బీమా యోజన అమలు చేయాలని, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లింపు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ బిజెపి జిల్లా కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు



# పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు



**రామాయంపేట, నేటిధాత్రి**

పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాల వద్ద రామాయంపేట పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యార్థులు కాకుండా ఎవరు వచ్చిన లోపలికి అనుమతి ఇవ్వడం లేదు. మాస్కాపింగు పాల్పడకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇలా ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం వల్ల మాస్ కా పింకు అవకాశం ఉండదని మంచి లక్ష్యంతో చదువుకొని ఉత్సాహంగా పరీక్షలు రాసే విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారు.

# 43 వ తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఎల్లారెడ్డిపేట (రాజన్న సిరిసిల్ల), నేటిధాత్రి**

ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు చట్కూరి నారగౌడ్ ఆధ్వర్యంలో 43 వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు జరిపారు. తదనంతరం నంద మూరి తారక రామారావు ఫోటోకు పూలమాల చేసి తెదేపా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు సూర్య నాయక్ హాజరై రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీని తెలంగాణ వ్యాప్తంగా పటిష్టం చేయడానికి నూతన కార్యక్రమాలు రూపొందిస్తున్నాము. స్థానిక సంస్థల్లో తెదేపా పార్టీ నుండి ఫోటిలో ఉండబోతున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్యాల ప్రహ్లాద, బందారపు మల్లారెడ్డి, లింగాల దాసు, కట్టెల బాలయ్య, లచ్చ గౌడ్, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి మున్సిపల్ ఎన్నికల కోసం ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష


**మందమర్రి నేటిధాత్రి**

మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ ఆధ్వర్యంలో, మందమర్రి మున్సిపల్ ఎన్నికలను వెంటనే నిర్వహించలని. మందమర్రి పాత బస్టాండ్ ఏరియాలోని మున్సిపాలిటీ ఆఫీస్ ఎదురుగా ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష చేయడం జరిగింది. అలాగే మందమర్రి లో పాలకవర్గం వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, అలాగే పాలకవర్గం లేక ఇక్కడ అభివృద్ధి కుంటుపడుతుందని జేఏసీ నాయకులు తెలియ చేయడం జరిగింది, మున్సిపల్ ఎన్నికలు జరిగేంత వరకు దశలవారీగా నిరసన కార్యక్రమాలు చేయడం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో మందమర్రి మున్సిపల్ ఎన్నికలు సాధన కమిటీ సభ్యులు ఒక్క రోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు.









# కన్నప్ప విడుదల వాయిదా

మంచు ఫ్యామిలీ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. అయితే ఈ సినిమాను మొదటగా ఏప్రిల్ 25న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా మూవీని వాయిదా వేసినట్లు మంచు విష్ణు వెల్లడించారు. వీఎఫ్‌ఎక్స్ ఆలస్యం అవుతుండడంతో ఈ మూవీని వాయిదా వేసినట్లు విష్ణు ప్రకటించాడు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ప్రెస్ నోట్ విడుదల చేశాడు. ప్రియమైన అభిమానులకు, సినీ ప్రేమికులకు విజ్ఞప్తి.. కన్నప్ప పోస్ట్ ప్రొడక్షన్ పనులు అద్భుతంగా సాగుతున్నాయి. ఈ సినిమాను అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నాం. ఈ ప్రాజెక్ట్ గొప్పగా రావడానికి మాకు మరింత సమయం పట్టేలా ఉంది. ఎందుకంటే ఒక ముఖ్యమైన ఎపిసోడ్‌కు మంచి %ఎఫ్‌ఈ% అవసరం. దాని వలన సమయం పడుతుంది. మూవీ విడుదల ఆలస్యం అవుతున్నందుకు అభిమానులకు, సినీ ప్రియులకు క్షమాపణలు చెబుతున్నాం. త్వరలోనే కొత్త తేదీతో మీ ముందుకు వస్తామంటూ విష్ణు రాసుకొచ్చాడు.




# టాలీవుడ్‌లో సీక్వెల్స్‌కి తిరుగులేదబ్బా అన్ని హిట్లే..!

ఇటీవలి కాలంలో ఓ సినిమా హిట్ అయితే దానికి వెంటనే సీక్వెల్స్ ప్లాన్ చేస్తూ ఉండడం మనం చూస్తూనే ఉన్నాం. ఒక్క తెలుగులోనే కాక ఇతర భాషలలోను సీక్వెల్స్ ట్రెండ్ నడుస్తుంది. అయితే తొలి పార్ట్ మంచి హిట్ అయి సెకండ్ పార్ట్ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టడం కూడా జరుగుతుంది. ఈ మధ్య కాలంలో టాలీవుడ్‌లో చూస్తే సీక్వెల్స్ ఫ్లాప్ అయిన సందర్భాలు చాలా తక్కువ. దాంతో సీక్వెల్ అంటే తెలుగువాళ్లకి ఓ పక్కా ప్లాన్ ఉంటుంది అనే ఫీలింగ్ జనంలో బలంగా నాటుకుపోయింది. బాహుబలితో సీక్వెల్ ట్రెండ్ తెలుగులో మొదలైంది. తొలి పార్ట్ కన్నా రెండో పార్ట్‌కే ఎక్కువ కలెక్షన్స్ వచ్చాయి. ఇక పుష్ప విషయంలోను అదే రిపీట్ అయింది. బన్నీ %-% సుకుమార్ కాంబినేషన్‌లో వచ్చిన పుష్ప రెండో భాగం, దేశవ్యాప్తంగా అన్ని మార్కెట్లలో ఘన విజయం సాధించింది. చిన్న సినిమాల స్థాయిలోనూ టాలీవుడ్ సీక్వెల్ గేమ్ స్ట్రాంగ్‌గానే ఉంది. హిట్ 2, మత్తు వదలరా లాంటి సినిమాలు కంటెంట్‌తో పేలిపోతే, టిల్లు స్క్వేర్ మొదటి భాగం హంగామా మీదే ట్రేడ్ రికార్డులను బద్దలు కొట్టింది.సీక్వెల్ అనగానే స్కేల్ పెంచి హంగామా చేయకుండా కథని ఇంకాస్త స్ట్రాంగ్‌గా చూపించడంతో మంచి రెస్పాన్స్ దక్కుతుంది. ఈ ట్రెండ్ ఇతర ఇండస్ట్రీలు అమలు చేయలేకపోతున్నాయి. కోలీవుడ్‌లో ఇండియన్ 2 ఎలాంటి ఫలితాన్ని అందుకుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కమల్ హాసన్ , శంకర్ వంటి బిగ్ కాంబో కూడా సీక్వెల్ విషయంలో బోల్తా పడ్డారు. ఇక మలయాళంలో చూస్తే లూసిఫర్‌కి సీక్వెల్ గా వచ్చిన ఎంపురాన్ అంత రెస్పాన్స్ దక్కించుకోలేకపోయింది. అయితే కన్నడలో కేజీఎఫ్ సీక్వెల్‌గా వచ్చిన కేజీఎఫ్ 2 బలంగానే కొట్టింది. ఇది పాన్ ఇండియా మార్కెట్‌ని టార్గెట్ చేస్తూ మంచి విజయం సాధించింది. ఇక హిందీలో కూడా కొన్ని సీక్వెల్స్ బాక్సాఫీస్ దగ్గర బోల్తా పడుతున్నాయి. ఏది ఏమైన టాలీవుడ్ దర్శకులు బ్రిలియంట్ కాన్సెప్ట్‌తో సీక్వెల్స్‌ని రూపొందిస్తున్నారు కాబట్టి అవి మంచి హిట్స్‌గా నిలుస్తున్నాయి.



# దర్శకుడిగా హృతిక్‌రోషన్

బాలీవుడ్‌లో యాక్షన్, రొమాంటిక్ చిత్రాల కథానాయకుడిగా హృతిక్‌రోషన్‌కు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ముఖ్యంగా 'క్రిష్' సిరీస్ చిత్రాలు ఆయనకు తిరుగులేని ఫాలోయింగ్‌ను తెచ్చిపెట్టాయి. ఈ ఫ్రాంఛైజీలో వచ్చిన మూడు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించాయి. దీంతో నాలుగోభాగం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'క్రిష్-4' అనౌన్స్‌మెంట్ త్వరలో ఉంటుందని బాలీవుడ్ మీడియాలో కూడా వార్తలొచ్చాయి. తాజాగా ఈ సినిమా తాలూకు అప్‌డేట్‌ను అందించారు హృతిక్‌రోషన్ తండ్రి, దర్శకుడు రాకేష్ రోషన్. 'క్రిష్-4'కు హృతిక్‌రోషన్ దర్శకత్వం వహిస్తారని ఆయన ప్రకటించారు. '25 ఏళ్ల క్రితం నిన్ను హీరోగా పరిచయం చేశా. ఇప్పుడు దర్శకుడిగా అవకాశమిస్తున్నా. 'క్రిష్' వంటి పాపులర్ సిరీస్‌తో నువ్వు దర్శకుడిగా ఇంట్రడ్యూస్ కావడం ఆనందంగా ఉంది. ఈ కొత్త ప్రయాణంలో నీకు అన్నీ విజయాలు దక్కాలని కోరుకుంటున్నా' అని రాకేష్‌రోషన్ తన సోషల్‌మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. దాదాపు 700కోట్ల భారీ బడ్జెట్‌తో నాలుగో భాగానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. 'క్రిష్' సిరీస్‌లో మూడు చిత్రాలకు రాకేష్ రోషన్ దర్శకత్వం వహించారు. దీంతో నాలుగు భాగాన్ని కూడా ఆయన డైరెక్ట్ చేస్తారని వార్తలు వినిపించాయి. రాకేష్ రోషన్ తాజా ప్రకటనతో 'క్రిష్-4'పై స్పష్టత వచ్చిందని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# ఓజీ మూవీకి సంబంధించి క్రేజీ అప్‌డేట్
## పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్‌కి పూనకాలే..!

ఒకప్పుడు పవన్ కళ్యాణ్ కనీసం ఏడాదికి అయిన ఒక సినిమా రిలీజ్ చేస్తూ ఉండేవారు. కాని ఆయన రాజకీయాలలోకి వచ్చాక సినిమాల సంఖ్య తగ్గించారు. ఇక ఉపముఖ్యమంత్రి బాధ్యత దక్కించుకున్న తర్వాత పవన్ కళ్యాణ్ సినిమాలు చేస్తారా లేదా అనే సందేహం కూడా అభిమానులలో కలుగుతుంది. అయితే ఇప్పుడు అభిమానులు అందరు కూడా ఓజీ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ మూవీకి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. సుజిత్ దర్శకత్వంలో తనకిష్టమైన సబ్జెక్ట్ ఓజీ కాగా, ఈ మూవీ 50 శాతం షూటింగ్ ఎన్నికలకి ముందే పూర్తి చేశారట. ఇక ఇప్పుడు పవన్ ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు కాబట్టి ఈ సినిమా కోసం కాల్షీట్స్ కేటాయించడం కష్టం అవుతుంది. హరిహర వీరమల్లు విడుదలైన తర్వాత ఓజీకి కాల్షీట్లు కేటాయించి సెప్టెంబరులో విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నారు. మే-జూన్ నెలల్లో 25 రోజుల షెడ్యూల్‌తో షూటింగ్‌ని ముగించాలని నిర్మాతలు భావిస్తున్నారట. మరోవైపు ఈ సినిమాని సెప్టెంబర్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేయాలని మేకర్స్ అనుకుంటున్నారట. ఈ విషయం ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుండడంతో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో ప్రియాంక మోహన్ నాయికగా నటిస్తోంది. ఇమ్రాన్ హష్మి విలన్. సుజిత్ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై దానయ్య భారీ బడ్జెట్‌తో ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఓజీ సినిమానే పవన్ కళ్యాణ్ చివరి సినిమానా లేదంటే ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం కూడా చేస్తారా అనేది తెలియాల్సి ఉంది. సనాతన ధర్మంపై దక్షిణాది రాష్ట్రాల్లో కూడా ప్రచారం చేయాల్సిన బాధ్యతలు పవన్ కళ్యాణ్‌కి ఉండగా, రానున్న రోజులలో ఆయన మరింత బిజీ కానున్నారట. దీంతో పవర్ స్టార్ ను ఇకనుంచి తెరపై చూడటం కష్టమనే అభిప్రాయం వినవస్తోంది. అభిమానులకు మాత్రం ఇది మింగుడు పడని వార్త అని చెప్పొచ్చు. పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం మార్చిలో విడుదల కావల్సి ఉండగా, అది వాయిదా పడింది. సినిమా బాగా ఆలస్యం అవుతుండటంతో దర్శకత్వ బాధ్యతల నుంచి క్రిష్ తప్పుకున్నారు. దాంతో నిర్మాత ఏఎం రత్నం తనయుడు జ్యోతికృష్ణ దర్శకత్వ బాధ్యతలు చేపట్టారు.

# లొకేషన్‌లో ఆయన్ని చూస్తే భయమేసింది


సన్నీడియోల్ కథానాయకుడిగా టాలీవుడ్ డైరెక్టర్ మలినేని గోపీచంద్ దర్శకత్వం వహించిన బాలీవుడ్ 'జాట్' చిత్రం ఏప్రిల్ 10న విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈసినిమాలో నటి రెజీనా కసాండ్రా కీలక పాత్ర పోషిస్తున్నది. ఇటీవల ముంబయ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఇందులోని తన పాత్ర గురించి, 'జాట్' సినిమా గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది రెజీనా. ' 'జాట్'లో నా పాత్ర పేరు భారతి. ఇలాంటి పాత్రను పోషించడం నా కెరీర్‌లో ప్రథమం. తెరపై నన్ను చూసి ఆశ్చర్యపోతారు. ఇదొక విభిన్నమైన కథ. ఒక్క రాత్రిలో జరిగే పెను విస్పోటనం అని చెప్పొచ్చు. సన్నీడియోల్ నట విశ్వరూపం చూస్తారు. లొకేషన్‌లో ఆయన పెర్‌ఫార్మెన్స్ చూసి నిజంగా భయమేసింది. ఇక ఆడియన్ ఎలా ఫీలవుతారో అర్థం చేసుకోండి. దేవుడు దిగి వస్తే.. అన్నట్టుగా ఉంటుం ది ఆయన పాత్ర. ఇంతకంటే ఈసినిమా గురించి చెప్పకూడదు. డైరెక్టర్ మలినేని గోపీచంద్‌కి బాలీవుడ్‌లో పెద్ద బ్రేక్ ఈ సినిమా.' అని చెప్పింది రెజీనా.



# నువ్వే నా ప్రపంచం



అచ్చ తెలుగందం శ్రీలీల పేరు ఇప్పుడు హిందీ చిత్రసీమలో హాట్‌టాపిక్‌గా మారింది. బాలీవుడ్‌లో తొలి చిత్రం విడుదల కాకముందే ఈ భామ ముంబయి ఫిల్మ్ సర్కిల్స్‌లో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నది. అందుక్కారణం హీరో కార్తీక్ ఆర్యన్‌తో ఈ అమ్మడి లవ్ ఎఫైర్ గురించి విస్తృతంగా ప్రచారం అవుతున్న వార్తలే. బాలీవుడ్ అరంగేట్ర చిత్రంలో కార్తీక్ ఆర్యన్‌తో కలిసి నటిస్తున్నది శ్రీలీల. అనురాగ్‌బసు దర్శకుడు. ఈ చిత్రానికి 'ఆషికీ-3' అనే టైటిల్ పెట్టినట్లు వార్తలొచ్చాయి. అయితే కొన్ని లీగల్ ఇష్యూస్ కారణంగా ఆ టైటిల్‌కు అనుమతి లభించలేదని తెలిసింది. ఇదిలావుండగా ఈ సినిమా షూటింగ్ సమయంలోనే కార్తీక్ ఆర్యన్, శ్రీలీల ప్రేమలో పడ్డారని, కార్తీక్ ఆర్యన్ ఫ్యామిలీ పార్టీకి శ్రీలీలను ప్రత్యేకంగా ఆహ్వానించారని, ఈ జంట గుట్టుగా ప్రేమాయణం సాగిస్తున్నారని బాలీవుడ్ మీడియాలో కథనాలొచ్చాయి. 'ఓ డాక్టర్ మా ఇంటికి కోడలిగా రావాలనుకుంటున్నాం' అంటూ ఇటీవల ఓ అవార్డుల వేడుకలో కార్తీక్ ఆర్యన్ తల్లి వ్యాఖ్యానించడంతో ఈ జంట లవ్ ఎఫైర్‌కు మరింత బలం చేకూరినట్లయింది. కార్తీక్ ఆర్యన్-శ్రీలీల నటిస్తున్న సినిమా షూటింగ్ ప్రస్తుతం పశ్చిమబెంగాల్‌లోని సిలిగురిలో జరుగుతున్నది. అక్కడి కాఫీ తోటల్లో ఓ పాటను చిత్రీకరిస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీలీలతో కలిసి ఉన్న ఓ ఫొటోను కార్తీక్ ఆర్యన్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేశారు. దీనికి 'తూ మేరీ జిందగీ' (నువ్వే నా ప్రపంచం) అంటూ సినిమాలోని ఓ పాట తాలూకు పల్లవిని క్యాప్షన్‌గా పెట్టారు. ఈ ఫొటోలో శ్రీలీల వైపు ఆరాధనాపూర్వకంగా చూస్తూ కనిపిస్తున్నారు కార్తీక్ ఆర్యన్. వారిద్దరి మధ్య కెమిస్ట్రీ ఎంత బలంగా ఉందో ఈ ఫొటో చూస్తే అర్థమవుతున్నదని, కార్తీక్ ఆర్యన్ తన మనసులోని మాటలు క్యాప్షన్ ద్వారా బయటపెట్టాడని నెటిజన్లు కామెంట్స్ చేస్తుండటం విశేషం. ఈ జంట ప్రేమ వ్యవహారంలో నిజమెంతుందో తెలియదు కానీ.. తొలి సినిమాతోనే బాలీవుడ్‌లో శ్రీలీల పేరు మార్మోగిపోతున్నదని ఫ్యాన్స్ అనుకుంటున్నారు.



# నాన్నది పోరాడే తత్త్వం

తన తండ్రి సైఫ్ అలీఖాన్‌పై కొన్ని రోజుల క్రితం జరిగిన దాడి గురించి రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో ఆయన కుమార్తె, నటి సారా అలీఖాన్ స్పందించింది. ఆ క్షణాలను ఆమె గుర్తు చేసుకుంటూ.. 'ఆ పదిహేను నిమిషాలు నన్ను అయోమయస్థితిలో పడేశాయి. ఏం జరుగుతుందో అర్థంకాలేదు. షాక్‌లో ఉండిపోయా. ఆసుపత్రికి చేరుకునేవరకూ ఫోన్‌కాల్స్ వస్తూనే ఉన్నాయి. చికిత్స అనంతరం ఆస్పత్రి నుంచి నాన్న చిరునవ్వుతో బయటికి రావడం చూసి ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నా. మేమంతా కంగారు పడకూడదనే నాన్న నిబ్బరంగా ఉన్నారు. నిజంగా చెప్పాలంటే ఆయనది పోరాడేతత్వం. కానీ నేను అలా కాదు.. ఊరకే ఏడ్చేస్తా. కంగారుపడిపోతా.' అంటూ భావోద్వేగానికి లోనయ్యింది సారా. జనవరి 16న అర్ధరాత్రి సమయంలో సైఫ్ అలీఖాన్ ఇంట్లోకి చొరబడిన దుండగుడు.. ఆయనపై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన విషయం తెలిసిందే. ఆ సంఘటనలో సైఫ్ అలీఖాన్ వెన్నెముకకు తీవ్రగాయమవ్వడంతో సర్జరీ చేశారు.

# మయన్మార్‌లో వరుస భూకంపాలు

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
మయన్మార్, థాయ్‌లాండ్‌లో సంభవించిన భూకంపం తీవ్ర విషాదాన్ని మిగలల్చింది. మయన్మార్‌లో మరోమారు శనివారం భూకంపం సంభవించడంతో ప్రజలు వణికిపోయారు. ఇప్పటి వరకు భూకంపంతో 1600మందికి పైగా మృతి చెందినట్లు తెలుస్తోంది. మయన్మార్, థాయ్‌లాండ్ దేశాలను శుక్రవారం రెండు అత్యంత శక్తిమంతమైన భూకంపాలు కుదిపేసిన విషయం తెలిసిందే. నిమిషాల వ్యవధిలోనే చోటు చేసుకున్న భూ ప్రకంపనలతో మయన్మార్, థాయ్ దేశాలు వణికిపోయాయి. రోడ్లు, వంతెనలు, ఎయిర్‌పోర్ట్‌లు దెబ్బతిన్నాయి. అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ విపత్తులో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ముఖ్యంగా మయన్మార్ ఈ విపత్తుకు తీవ్రంగా ప్రభావితమైంది. మృతుల సంఖ్య కూడా అక్కడ భారీగానే ఉంది. తాజా సమాచారం ప్రకారం రెండు దేశాల్లో భూకంపం కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 1,000 దాటింది. మయన్మార్‌లో కనీసం 1002 మంది మరణించినట్లు మయన్మార్ మిలిటరీ అధికారులు ఓ ప్రకటనలో వెల్లడించారు. మరో, 2376 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. శిథిలాల కింద వందల మంది చిక్కుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మర సహాయ చర్యలు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. శిథిలాల తొలగింపు తరవాత మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా.. బ్యాంకాక్ లో 10 మంది మరణించగా.. ఓ భారీ భవంతి కూలిన ఘటనలో దాదాపు 100 మంది నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు. అయితే రెండు దేశాల్లో మరణాల సంఖ్య 10 వేలు దాటే అవకాశం ఉన్నదని అమెరికా ఏజెన్సీ అంచనావేసింది. భూకంపం కారణంగా కూలిన 30 అంతస్థుల భవంతి కింద మరో 43 మంది చిక్కుకుపోయారు. వీరిని వెలికి తీసేందుకు సహాయకచర్యలు జరుగుతున్నాయి. అయితే మయన్మార్‌లో భూకంపం సంభవించిన వెంటనే ప్రధాన నరేంద్ర మోదీ ఆ దేశాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే భారత్ నుంచి ఆ దేశానికి సహాయపు సామాగ్రిని విమానంలో పంపించారు. భూవిలయంతో వణికిపోయిన మయన్మార్‌ను తాజాగా మరిన్ని ప్రకంపనలు కలవరపెడుతున్నాయి. శుక్రవారం అత్యంత తీవ్రతతో పలుసార్లు కంపించగా.. శనివారం కూడా ప్రకంపనలు వస్తున్నాయి. ఉదయం 11.53 సమయంలో 4.3తీవ్రతతో భూమి కంపించింది. మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత 3.8 తీవ్రతతో ఒకసారి, తాజాగా 2.50 గంటల సమయంలో 4.7 తీవ్రతతో మరోసారి ప్రకంపనలు వచ్చినట్లు-భారత్‌లోని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ వెల్లడించింది. భూకంప బాధిత దేశాన్ని ఆదుకునేందుకు అంతర్జాతీయ సమాజం తమవంతు సాయాన్ని పంపిస్తున్న సమయంలో తాజా ప్రకంపనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. మయన్మార్‌లోని ఓ ప్రాంతంలో భూకంపం తర్వాత భూమిలో నుంచి నీళ్లు ఉబికి వస్తుండటం విస్మయానికి గురిచేసింది. ఒక్కోసారి వందల అడుగులు బోరు వేసినా దొరకని నీళ్లు భూకంపం దెబ్బకు పొంగుకుంటూ వస్తున్నాయని ఈ వీడియో చూసిన వాళ్లంతా నోరెళ్లబెట్టారు. అయితే.. భూకంపం వల్ల వాటర్ లైన్స్ పగిలిపోయి ఇలా అయి ఉండొచ్చని.. అంతేతప్ప ఇవి భూమి లోపల నుంచి వస్తున్న నీళ్లు కావని ఎక్కువ మంది నెటిజన్లు అభిప్రాయపడ్డారు. భూ ఫలకాల్లో మార్పులు సంభవించినప్పుడల్లా భూకంపాలు సంభవిస్తుంటాయి. నేపాల్, టిబెట్, భూటాన్, చైనాలోని ఎత్తైన ప్రాంతాలపై దీని ప్రభావం ఉంటుంది. భవిష్యత్‌లోనూ భూకంప ప్రమాదాలు పొంచి ఉన్నాయని సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు. పలుచోట్ల ఎత్తైన ఆలయాలు, గోపురాలు కుప్పకూలాయి. మండాలెలో ఇర్రవడ్డీ నదిపై ఉన్న అతి పురాతన అవా బ్రిడ్జి కూలిపోయింది. ప్రకృతి విలయంతో వణికిన మయన్మార్, థాయ్‌లాండ్‌లను ఆదుకునేందుకు ప్రపంచ దేశాలు ముందుకొస్తున్నాయి. ఇప్పటికే భారత్.. 'ఆపరేషన్ బ్రహ్మ' కింద మయన్మార్‌కు 40 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. టెంట్లు, దుప్పట్లు-, స్లీపింగ్ బ్యాగులు, జనరేటర్లు ఆహార ప్యాకెట్లను అందించింది. 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని కూడా పంపించింది. అటు-అమెరికా, ఇండోనేషియా, చైనాలు కూడా అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించాయి.



# ఆదర్శం కోసం పుట్టిన పార్టీ టీడీపీ



**అమరావతి,నేటిధాత్రి:**
ఒక మహనీయుడి విజన్ తెలుగుదేశం పార్టీ అని... ఎన్టీఆర్ వంటి వ్యక్తి మళ్లీ పుట్టరని టిడిపి అధినేత, సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఒక ఆదర్శం కోసం పుట్టిన పార్టీ టీడీపీ అని చెప్పుకొచ్చారు. పార్టీ పెట్టిన 9 నెలల్లో అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. యువతను రాజకీయాల్లోకి తెచ్చిన నేత ఎన్టీఆర్ అని తెలిపారు. పార్టీకి మనమంతా వారసులమని.. పెత్తందారులం కాదన్నారు. 'నేను కూడా పార్టీకి అధ్యక్షుడిని.. టీమ్ లీడర్‌ను మాత్రమే. నా చుట్టూ తిరిగితే పదవులు రావు.. క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే పదవులని అన్నారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేళ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాబు మాట్లాడారు. పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీలో కార్యకర్తలే ఫస్ట్.. తర్వాతే నాయకులన్నారు. మంచికి మంచిగా ఉంటా.. లేదంటే తాట తీస్తానని హెచ్చరించారు. ఎవరు తప్పు చేసినా శిక్షించాల్సిందే అని అన్నారు. పార్టీలో కొత్తవాళ్లు, పాతవాళ్లు కలిసి పనిచేయాలని సూచించారు. కార్యకర్తలు హుషారుగా ఉంటే పార్టీకి ఓటమి ఉండదన్నారు. కార్యకర్తల్లో జోష్ తగ్గినప్పుడే ఇతర పార్టీలకు కొమ్ములొస్తాయన్నారు. తన జీవితంలో ఓటమిని అంగీకరించనని.. ఏపీని అభివృద్ధి చేసి నెంబర్ 1గా నిలబెడతానని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే బాధ్యత తనదన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసేవారికి అండగా ఉంటానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో యువతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న డీఎస్సీపై సీఎం కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్‌లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. అలాగే మేలో తల్లికి వందనం పథకం అమలులోకి తీసుకువస్తామని తెలిపారు. అంతేకాకుండా రేపు మరో చరిత్రకు శ్రీకారం చుట్టబోతున్నామని చెప్పారు. పేదరికం లేని సమాజం కోసం పీ4, మార్గదర్శి - బంగారు కుటుంబం తీసుకొస్తున్నామని తెలిపారు. సంపద సృష్టించాలి.. ఆ సంపద పేదలకు చేరాలనేదే తన లక్ష్యమని స్పష్టం చేశారు. పేదరిక నిర్మూలనకు అందరూ సహకరించాలని కోరారు. జనాభా పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇద్దరు పిల్లలకు తక్కువ కాకుండా కనాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. డీపీని లేకుండా చేయాలని చాలా మంది చూశారని.. టీడీపీని నాశనం చేయాలనుకున్నవారు కాలగర్భంలో కలిసిపోయారన్నారు. పార్టీని స్థాపించిన ముహూర్త బలం చాలా గొప్పదని తెలిపారు.తెలుగువారు ఉన్నంత రకు టీడీపీ ఉంటుందని వెల్లడించారు. తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన జెండా టీ-డీపీ అని అన్నారు. అన్ని వర్గాలకు టీ-డీపీ న్యాయం చేస్తుందని చెప్పారు. బీసీలంటే సమాజానికి వెన్నెముక అని గుర్తించిన పార్టీ టీ-డీపీ అని.. పదవుల్లో అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్షంగా పనిచేసిన పార్టీ టీ-డీపీ అని.. చరిత్రలో టీ-డీపీ నాటి స్వర్ణయుగం అని చెప్పుకునే రోజులు వస్తాయని అన్నారు. ఏపీని అప్పుల కుప్పగా మార్చి వెళ్లారని మండిపడ్డారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెట్టాలని ఆలోచించామని.. రాష్ట్రం కోసం జనసేన, బీజేపీతో జతకట్టామని తెలిపారు. 93 శాతం స్ట్రయిక్ రేట్‌తో అద్భుత విజయం సాధించామని.. నాడు టీ-డీపీ చేసిన పనులతో ఇప్పుడు తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందన్నారు. ఐటీ-విప్లవాన్ని తీసుకొచ్చింది తెలుగుదేశం పార్టీయే అని చెప్పుకొచ్చారు. 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు చేసిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. 43వ ఆవిర్భావ వేడుకల్లో పలువురు మంత్రులు, పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ క్రమంలో మంగళగిరి పార్టీ కార్యాలయంలో పండగవాతావరణం నెలకొంది.

# హైదరాబాద్‌లో లింక్ రోడ్ల నిర్మాణం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రోడ్ల విస్తరణకు అవసరమైన చోట బూసేకరణ చేపట్టాలని, ధర ఎక్కువైనా వెనక్కి పోవద్దని అన్నారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజధాని నగరంతో పాటు హెచ్ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలో విశాల ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని సీఎం అన్నారు. అనుసంధాన రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పురపాలక, పట్టణభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్ తదితరులు పాల్గొన్నారు

# హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు

**సిమ్లా,నేటిధాత్రి:**
తెలంగాణలో వేగంగా పెరుగుతోన్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని అవసరమైన విద్యుత్ కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ మేరకు హిమాచల్‌తో ఒప్పందాన్ని చేసుకుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఛత్తీస్‌ఘడ్‌తో ఒప్పందం చేసుకోగా ఇప్పుడు హిమాచల్‌తో ప్రబుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ- 2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో విద్యుత్ ఒప్పందం చేసుకోవడం జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ భద్రతను పెంచుకునే అంశంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర భాగస్వామ్యంతో ఆర్థికంగా మేలైనది, స్వచ్ఛమైన విద్యుత్‌ను పొందేందుకు ఈ ఒప్పందం గొప్ప ముందడుగన్నారు. శనివారం ఆయన హిమాచల్ రాజధాని సిమ్లాలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖుతో సమావేశమైన భట్టి.. విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్నారు. థర్మల్ పవర్‌తో పోల్చినప్పుడు జల విద్యుత్ వ్యయం తక్కువగా ఉంటుందని భట్టి అన్నారు.
అంతేకాకుండా థర్మల్ పవర్ ఉత్పత్తి ఖర్చు ఏటా పెరుగుతూ ఉండగా.. హైడల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు క్రమంగా తగ్గుతూ వస్తోందన్నారు. ఎక్కువ జీవనదులు ఉన్న రాష్ట్రం కావడంతో సంవత్సరంలో 9 నుంచి 10 నెలల పాటు నిరంతర హైడల్ పవర్ ఉత్పత్తికి అనువుగా ఉంటుందని అన్నారు. ఇక్కడ విద్యుత్ సరఫరా అధికంగా ఉండడమే ఒప్పందానికి కారణమన్నారు. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు, పర్యావరణ హితమైన విద్యుత్‌ను అందించేందుకు అవకాశం ఉంటుంది. ఈ ప్రాజెక్టులను తెలంగాణ జెన్‌కో నామినేషన్ విధానంలో చేపడుతుందని భట్టి తెలిపారు. తెలంగాణలో నిరంతర విద్యుత్‌కు అంతరాయం లేకుండా అసవరమైన మేరకు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రజలపై భారం పడకుండా కూడా జాగ్రత్తలు తీసుకున్నామని డిప్యూటి సిఎం భట్టి అన్నారు.

# తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన టీడీపీ



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని.. కూటమి ప్రభుత్వ ఆలోచనలు ప్రజలకు వివరించాలని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. దేశ చరిత్రలో ఎన్నో పార్టీ వచ్చాయని.. పోయాయి కానీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన పార్టీ టీడీపీ అని చెప్పారు. తెలుగుదేశం పార్టీ తనకు కన్నతల్లితో సమానమని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సీఎం చంద్రబాబు టీడీపీలో సముచిత స్థానం కల్పించారని ఉద్ఘాటించారు. దేశంలో చరిత్రలో నిలిచిపోయేలా కోటి మంది సభ్యత్వాలతో నడుస్తున్నది అంటే దానికి కారణం యువనేత లోకేష్ అని తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం చంద్రబాబు ఆధ్వర్యంలో కృషి చేస్తామని ఉద్ఘాటించారు. టీడీపీ అడ్రస్‌ను సవాల్ చేసిన వ్యక్తులే ప్రస్తుతం చరిత్రలో అడ్రస్ లేకుండా పోయారని అన్నారు. తమ కుటుంబానికి రాజకీయంగా అవకాశాలు కల్పించింది టీడీపీ మాత్రమేనని స్పష్టంచేశారు. కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ రథసారథులని... వారి సంక్షేమం కోసం కృషి చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఒక ప్రాంతీయ పార్టీగా ఎన్నో విజయాలు సాధించి.. జాతీయ రాజకీయాల్లో టీడీపీ కీలక పాత్ర పోషించిందని తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు వ్యాఖ్యానించారు. తెలుగువారికి జాతీయ స్థాయిలో తెలుగుదేశం పార్టీ గుర్తింపు తెచ్చిందని చెప్పారు. ఒక ప్రాంతీయ పార్టీ జాతీయ స్థాయిలో ప్రధాన ప్రతిపక్షంగా ఎదిగిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని అన్నారు. ఒక ప్రాంతీయ పార్టీలో కోటిమంది సభ్యత్వాలు తీసుకోవడం సామాన్యమైన విషయం కాదన్నారు. కార్యకర్తలకు కేవలం టీడీపీ పార్టీలో మాత్రమే గుర్తింపు లభిస్తుందని తెలిపారు.రాబోయే కాలంలో రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరూ కలిసి కష్టపడి పనిచేయాలని సూచించారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని... దానికోసం కార్యకర్త స్థాయి నుంచి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు.

# టీడీపీ ఆవిర్భావం రోజు చంద్రబాబు ఎక్కడ



**గుంటూరు,నేటిధాత్రి:**
టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవాలను పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్న్న వేళ మాజీమంత్రి అంబటి రాంబాబు చంద్రబాబుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నిజమైన తెలుదేశం కార్యకర్తలకు, అభిమానులకు శుభాకాంక్షలు అని తెలిపారు. టీడీపీ తెలుగు ప్రజలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తేవటానికి పుట్టిన పార్టీ అని చెప్పారు.. ఆయన చెప్పిన చరిత్ర మామూలు చరిత్ర కాదు..
టీడీపీ ఆవిర్భవించిన రోజు చంద్రబాబు కాంగ్రెస్ జెండా మోస్తున్నారు.. ఇందిరాగాంధీ ఆజ్ఞాపిస్తే ఆయన మామ చంద్రబాబు మీదే పోటీ చేస్తా అన్నాడు.. ఎన్టీఆర్ పెట్టిన టీడీపీ జెండా పక్కన భారతదేశంలో ఉన్న అన్నీ పార్టీల జెండాలు పెట్టారు.. అధికారంలో లేనప్పుడు సూపర్ సిక్స్ అన్నారు.. వచ్చాక చేయలేమంటున్నారు.. చంద్రబాబు ఊసరవెల్లి రాజకీయాలకు పెట్టింది పేరు.. చంద్రబాబు జైల్లో
ఉన్నప్పుడు వణికిపోయిన లోకేష్.. నాలుగుసార్లు ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు తాను చేసిన గుర్తుంచుకునే పని చెప్పగలరా.. వైఎస్ఆర్ మీ కన్నా తక్కువకాలం చేసినా ఆయన పేరు చెబితే అనేక కార్యక్రమాలు గుర్తుకు వస్తాయి.. చంద్రబాబు పేరు చెబితే వెన్నుపోటు తప్ప ఏమీ గుర్తు రాదు.. ఈ పార్టీ కాదు ఇంకొక పార్టీ వీటిని తోసేస్తాడు.. రెండెకరాల చంద్రబాబు రెండువేల కోట్లకు పడగలెత్తాడు..
చంద్రబాబు కుమారుడు కాబట్టే లోకేష్ మంత్రి అయ్యాడు.. కాంట్రాక్టర్ల కోసం చంద్రబాబు పోలవరాన్ని తాకట్టు పెట్టారు.. సంపద సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు పీ4 అంటున్నారు.. అమరావతిని కూడా పరిపూర్ణం చేసే శక్తి చంద్రబాబుకు లేదు.. ప్రభుత్వం వచ్చి ఏడాదైనా ఇంకా మా ప్రభుత్వం మీదే నిందలు వేస్తారు.. దోచుకోవటం.. దాచుకోవటం తప్ప చంద్రబాబుకు ఏమీ తెలియదు.. ఓటుకు నోటులో టక్కున దొరికిపోయిన చంద్రబాబు.. ఏపీలో ఎన్నికలకు ఇంత ఖర్చు అవుతుంది అంటే అది చంద్రబాబు పుణ్యమే.. ఎక్కడి వెళ్ళినా రెడ్ బుక్ చర్చ జరుగుతుంది అని వ్యంగ్యం చేస్తున్న లోకేష్.. స్కిల్ స్కాం కేసులో చంద్రబాబు జైలుకు వెళ్లిన సమయంలో మీరు ఎన్ని పాట్లు పడ్డారు.. ఎన్నో ఆరోపణలు చేసి వణికిపోయారు.. అంత అహం పనికి రాదు రాజా.. అందరి బుక్ లో నీ పేరే రాస్తున్నారు పసి రాజా.. టీడీపీకి పని చేసిన మాకు పనులు చేయాలని మీ చుట్టూ తిరుగుతున్నారు.. కోర్టులు ఏ విధంగా స్పందిస్తున్నారో చూడాలి.. మీ రెడ్ బుక్ రాజ్యాంగం చూసి భయపడే వాళ్ళు లేరు.. టీ-డీపీని కబ్జా చేసి మాట్లాడుతున్నారు.. అవకాశవాద రాజకీయాలతో నడుస్తున్న పచ్చ పార్టీ.. సింగిల్ గా వస్తే మీరు ఏమీ చేయలేరు అని' అంబటి రాంబాబు వెల్లడించారు.

# బీసీ రిజర్వేషన్‌పై బీజేపీ చిత్తశుద్ధిని చాటుకోవాలి

- నాడు బీసీలకు బీఆర్ఎస్ పెద్దపీట.. పలు ఉన్నత స్థానాలు
- మోసం చేస్తే గుణపాఠం తప్పదు : కవిత



**హైదరాబాద్,నేటిధాత్రి:**
బీసీల రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ పార్టీ చిత్తశుద్ధిని చాటుకోవాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కామారెడ్డిలో శనివారం బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లుల స్థితిపై ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు. ఈ బిల్లులను కేంద్రం ఆమోదించడంపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సమాధానం చెప్పాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 52 శాతం అని తేలిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. కాంగ్రెస్ చేసిన కుల సర్వే ద్వారా బీసీల జనాభా తగ్గించి.. ఓసీల జనాభాను పెంచారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. గ్రామాల వారీగా కులాల వారీగా ప్రభుత్వం జనాభా లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. ఎంబీసీ కులాలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని అన్నారు. ఇంత వరకు ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఎందుకు ఏర్పాటు చేయలేదని నిలదీశారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు. కానీ తమ పోరాటం వల్ల విద్యా, ఉద్యోగ రంగాల్లో కూడా ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ చట్టాలు చేసిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ హయాంలో బీసీలకు లక్షా 55 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. కులవృత్తులను బలోపేతం చేస్తుంటే కొంత మంది ఎగతాళి చేశారని అన్నారు. కానీ గత 15 నెలలుగా కులవృత్తులు ఏ విధంగా కుదేలయ్యాయో చూస్తున్నామని చెప్పారు. బీసీ నాయకత్వం బలపడడానికి ఐదుగురిని రాజ్యసభకు, 8 మందికి ఎమ్మెల్సీ,58 మందికి కార్పొరేషన్ చైర్మన్ల పదవిని ఇచ్చామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేసిందని ఉద్ఘాటించారు. ఉస్మానియా యూనివర్సిటీ వీసీ పదవి ఎప్పుడూ బీసీలకు దక్కలేదని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. మొట్టమొదటి సారిగా రవీందర్ యాదవ్‌ను కేసీఆర్ వీసీగా నియమించారని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. అడ్వొకేట్ జనరల్‌గా బీసీ బిడ్డ అయిన ప్రసాద్‌ను నియమించిన ఘనత కేసీఆర్‌దని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చిందని.. దాంతో తెలంగాణలో రిజర్వేషన్లు 54 శాతం అమలవుతున్నాయని అన్నారు.

# సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం



- దేశంలో తెలంగాణలో మాత్రమే పంపిణీ
- సన్నబియ్యంతో అదనంగా 2800 కోట్ల భారం
- నేడు సీఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం
- పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**సూర్యాపేట,నేటిధాత్రి:**
సన్నబియ్యం పంపిణీ రాష్ట్ర చరిత్లరో నిలిచి పోయే కార్యక్రమమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉగాది రోజున ఇది ప్రారంభం కానుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. శనివారం మెల్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెల్లరేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉగాది రోజున ఆదివారం హుజూర్‌నగర్ వేదికగా ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి అర్హులందరికీ రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా మరో 30 లక్షల మందిని రేషన్‌కు అర్హులుగా గుర్తించబోతున్నట్లు వెల్లడించారు. పేదలకు త్వరలో ఉప్పు, పప్పు, చింతపండు వంటి సరకుల్ని కూడా రేషన్‌దుకాణాల ద్వారా అందిస్తామని చెప్పారు. దొడ్డుబియ్యం స్థానంలో సన్నబియ్యం పంపిణీ వల్ల రాష్ట్రంపై రూ.2,800 కోట్ల అదనపు భారం పడనుంది. ఆ భారాన్ని భరించాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. దేశంలోనే పేదలకు సన్నబియ్యం అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలవబోతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ఉచితంగా సన్నబియ్యం అందించబోతున్నామని చెప్పారు. ప్రతి లబ్ధిదారుకు 6 కిలోల బియ్యం ఇస్తాం. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చని కూడా తెలిపారు. అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరుంటే కార్డులేకపోయినా రేషన్ తీసుకోవచ్చన్నారు. నా సుదీర్ఘ రాజకీయ అనుభవంలో ఇంత మంచి సంక్షేమ పథకాన్ని చూడలేదన్నారు. రేషన్‌కార్డుపై ప్రధాని ఫొటో గురించి ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని అన్నారు. కొత్తగా జారీచేసే వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్‌కార్డుల సంఖ్య కోటికి, లబ్ధిదారులు 3.10 కోట్ల మంది అవుతారని అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. సన్న బియ్యాన్ని రాష్ట్ర అవసరాలకే వాడతాం. ఎఫ్‌సీఐకి ఇవ్వం. దొడ్డు బియ్యం మాత్రమే ఇస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

# సోషల్‌మీడియా అకౌంట్లపై దృష్టిపెట్టండి




- బీఆర్ఎస్ నాయకులపై కక్షతోనే అక్రమ కేసులు
- ఫొటోలు మార్ఫింగ్ చేస్తున్నా కొందరిపై ఎందుకు చర్యల్లేవ్ : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టడంలో ఉన్న శ్రద్ధ మరే విషయంలో ఎందుకు ఉండటం లేదని, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సైబర్ పెట్రోలింగ్ చేస్తున్నదా అని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ సోషల్‌మీడియా అకౌంట్ల మీద ఒక్క కేసు కూడా ఎందుకు పెట్టడం లేదని నిలదీశారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరోకి కేవలం బీఆర్ఎస్ సోషల్‌మీడియా అకౌంట్లే కనిపిస్తున్నాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మార్ఫింగ్ ఫొటోలను పోస్టు చేస్తున్నారని, కాంగ్రెస్ సోషల్‌మీడియా అకౌంట్ల నుంచి దారుణంగా ట్రోల్ చేస్తున్నారని తెలిపారు. రేవంత్ సైన్యం పేరిట కేటీఆర్‌పై దారుణమైన పోస్టులు పెడితే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఎన్ని దారుణమైన పోస్టులు పెడుతున్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని అడిగారు. గౌతమ్, దిలీప్ కొణతం, మన్నె క్రిశాంక్ సోషల్‌మీడియా పోస్టుల్లో ఎలాంటి అసభ్యత ఉండదని.. అయినా వారిపై కేసులు ఎలా నమోదు చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నిలదీశారు. దిలీప్ కొణతం, జర్నలిస్టు రేవతిపై వ్యవస్థీకృత నేరాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నారని, వారంతా ఏం తప్పు చేశారని ప్రశ్నించారు. సోషల్‌మీడియాలో ప్రజల బాధను పోస్టు చేస్తే.. అది ఆర్గనైజ్డ్ క్రైమ్ ఎలా అవుతుందని నిలదీశారు. ఇవాళ తెలంగాణలో ఆర్గనైజ్డ్ క్రైమ్ చేస్తున్నది కాంగ్రెస్, బీజేపీలు అని, వాటి మీద కేసులు పెట్టాలని సూచించారు. వాటిపై బీఆర్ఎస్ నేతలు ఎన్ని ఫిర్యాదులు చేసినా పోలీసులు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao**, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999